
సెంటిమెంట్ 'సింధూరం'



సెంటిమెంట్‌కు పునాది అభద్రత అంటారు. రాజకీయ నాయకులకు సహజంగానే సెంటిమెంట్లు ఎక్కువ. తిరుపతి నగరంలోని ఒక హోటల్ చాలా ఏళ్లుగా స్థానిక నాయకులకు సెంటిమెంట్‌గా మారింది. గోవిందరాజస్వామి కోనేటి కట్ట సమీపంలో ఉండే ఈ హోటల్ ముందు నాయకుల కార్లు బారులు తీరి కనిపిస్తాయి. ఎన్నికల సమయంలో అర్ధరాత్రీ అపరాత్రీ అని లేకుండా ఇక్కడికి రాకపోకలు సాగుతుంటాయి. బుజ్జగింపులు, సర్దుబాట్లు, బెదిరింపులు.. వ్యూహాలూ, ప్రతివ్యూహాలకు ఈ హోటలే వేదిక. నిజానికి దీనికి ఎదురుగా ఉన్న కోనేటి కట్ట ఒకప్పుడు రాజకీయ అడ్డాగా ఉండేది. ఏ పార్టీ సభలైనా అందులోనే జరిగేవి. చిన్నా చితకా నాయకులూ కోనేటి మెట్లమీదే సమాలోచనలు జరిపేవారు. కోనేటికట్ట ఇప్పుడు ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితమయ్యాక సమీపంలోని హోటల్ రాజకీయ వేదికగా మారింది. చదలవాడ కృష్ణమూర్తి ఎమ్మెల్యేగా ఈ హోటల్‌లోని ఒక గదిలో తరచూ రాజకీయ సమాలోచనలు జరిపేవారు. ఆ తర్వాత కందాటి శంకర్ రెడ్డికి ఇదే గది వేదిక అయ్యింది. దివంగత ఎమ్మెల్యే వెంకటరమణ కూడా దీన్నే తన రాజకీయ కార్యకలాపాలకు కేంద్రం చేసుకున్నారు. ఆయన ఏకంగా ఒక ఫ్లోర్‌నే తన అధీనంలో ఉంచుకున్నారు. ఎన్నికల సరంజామా అంతా ఇక్కడి నుంచే పంపిణీ అవుతూ ఉండేది. 2004లోనూ, 2014లోనూ ఆయన విజయానికి ఈ హోటల్‌లోని ప్రత్యేకమైన ఆ గదే సెంటిమెంట్ అని నమ్మేవారు.ఆయన మరణానంతరం 2015 ఉప ఎన్నికలోనూ సుగుణమ్మ ఘనవిజయం వెనుక ఈ హోటల్ గది కీలకం అయ్యిందంటారు. 2019 ఎన్నికల్లో వైసీపీ విజయం తర్వాత అధికార పార్టీ కీలక యువనేత దృష్టి టీడీపీ ముద్ర ఉన్న ఆ హోటల్ మీద పడింది. ఆ వెంటనే సెంటిమెంట్ గది వారి అధీనంలోకి మారిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలన్నీ కోనేటికట్ట గట్టుపై ఉన్న ఆ హోటల్ నుంచే సాగించారని చెబుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్, టౌన్‌బ్యాంకు, ఎంపీ ఉప ఎన్నికల్లోనూ అదే హోటల్ గది వారికి ఉపయోగపడినట్లు ప్రచారం. ఇప్పుడూ ఆ హోటల్ మహా సందడిగా కనిపిస్తోంది. స్వంత పార్టీలోని అసంతృప్తులను బుజ్జగించడం, దారికిరాకపోతే తమదైన శైలిలో దారికి తెచ్చుకోవడం, ప్రతిపక్షాలకు చెందిన నాయకులను ప్రలోభాలకు గురిచేయడం వంటివన్నీ ఇక్కడే జరుగుతున్నట్టు ప్రచారం జరుగుతోంది.

- తిరుపతి,ఆంధ్రజ్యోతి

కొండెక్కిన రాజకీయం



పార్వేటమండపం వద్ద ముద్ర నారాయణతో తిరుమలవాసులు

- **నిబంధనలకు విరుద్ధంగా తిరుమలలో కులం పేరుతో ఆత్మీయ సమావేశం**
- **మన యువ నాయకుడు అభినయ్‌ని గెలిపించుకోవాలంటూ తీర్మానం**

తిరుమల, ఫిబ్రవరి3(ఆంధ్రజ్యోతి): వైసీపీ రాజకీయం ఏకంగా తిరుమల కొండెక్కింది. పవిత్రమైన తిరుమలలో నిబంధనలకు విరుద్ధంగా కులంపేరుతో సమావేశాన్ని నిర్వహించి తమ యువ నాయకుడిని గెలిపించుకోవాలంటూ తీర్మానాలు చేసుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో తిరుపతి డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ ఆధ్వర్యంలో తిరుమలలోని పార్వేట మండపంలో శనివారం మధ్యాహ్నం బలిజ సంఘ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తిరుమలలో స్థానికులకు ఎన్నో సౌకర్యాలు సమకూర్చిన ప్రస్తుత ఎమ్మెల్యే కరుణాకర రెడ్డి కుమారుడు అభినయ్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించి బలిజల విశ్వాసాన్ని చాటాలని తీర్మానాలు చేసుకున్నారు. తిరుమలలో ఇలాంటి సమావేశాలు నిర్వహించడంపై నిషేధం వున్నప్పటికీ పార్వేటమండపంలో గోప్యంగా కులం పేరుతో రాజకీయ సమావేశాన్ని నిర్వహించడం విమర్శలకు దారితీసింది.

మతిపోగొడుతున్న అగరాల జాబితా



అగరాల జాబితాలో 877వ నంబరునుంచి వరుసగా 16మంది ఓటర్లకు ఒకటిగానే నమోదైన తండ్రి లేదా భర్తల పేర్లు

చంద్రగిరి మండలంలోని పోలింగ్ కేంద్రం నంబరు 123 అగరాల గ్రామ ఓటర్ల జాబితాలో సీరియల్ నంబరు 878, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3406998లతో ఓటరు పేరు అబ్దుల్ రజాక్, వయసు 33 అని పురుషుడి పేరు నమోదై వుంది. కానీ లింగం స్త్రీ అని పేర్కొనడంతో పాటు ఫొటో కూడా స్త్రీదే వుంది. భర్త పేరు అని మళ్ళీ అబ్దుల్ రజాక్ పేరే కనిపిస్తోంది. అందులో పేర్కొన్న 8-248 నంబరు ఇంటికి వెళ్ళి ఆరా తీస్తే ఫొటోలో వున్న మహిళ పేరు షాకీరా అని తేలింది. ఓటరుగా ఆమె పేరు బదులు భర్త పేరు నమోదైంది. ఓటరు జాబితాలో ఈ తప్పిదాన్ని సరిదిద్దితే తప్ప ఈ కార్డు తీసుకెళ్ళి ఆమె ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం లేదు.చంద్రగిరి నియోజకవర్గంలో తుది ఓటర్ల జాబితా తయారైన తీరుకు ఇదో మంచి నిదర్శనం.

- **ఓటరు కార్డుల్లో తప్పులే తప్పులు**
- **చంద్రగిరిలో మారని పాత పొరబాట్లు**

తిరుపతి, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి):కేంద్ర ఎన్నికల కమిషన్ మొదలుకుని, రాష్ట్ర ఎన్నికల అధికారులు, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు ఎంతగా మార్గదర్శకం చేసినా... ఎన్నిసార్లు సమీక్షించినా... ప్రత్యక్షంగా పరిశీలించినా.. చంద్రగిరి నియోజకవర్గ ఓటర్ల తుది జాబితా తయారీపై అవేవీ ప్రభావం చూపలేదు. ఉదాహరణకు చంద్రగిరి మండలం అగరాల పోలింగ్ కేంద్రానికి చెందిన జాబితా చూస్తే మతి పోవడం ఖాయం. పోలింగ్ కేంద్రం 123 పరిధిలో సీరియల్ నంబరు 877 నుంచీ 892 వరకూ వరుసగా మొత్తం 16 కార్డులు ఇదే తీరులో వున్నాయి. కొన్ని కార్డుల్లో ఓటరు పేరు మగవారిదైతే ఫొటో ఆడవారిది ముద్రించి వుంది. అలాగే అన్ని కార్డుల్లో ఓటరు పేరు, తండ్రి లేదా భర్త పేరు రెండూ ఒకటే నమోదై వున్నాయి. ఈ తప్పుల కారణంగా ఈ ఎపిక్ కార్డులేవీ చెల్లుబాటు కాని పరిస్థితి నెలకొంది. ఇవన్నీ గతేడాది అక్టోబరు 27 - ఈ ఏడాది జనవరి 22 నడుమ నమోదు చేసినవి. ఈ తప్పిదాలను సరిదిద్దితే తప్ప ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం లేదు.

877 ఓటరు సీరియల్ నంబరు, ఐఏఎక్స్ 3397528 ఎపిక్ నంబరు, 2-251 ఇంటి నంబరు చిరునామాలతో ఖాదర్ బాషా, వయసు 20 అన్న పేరు జాబితాలో నమోదైంది. తండ్రి పేరు కూడా ఖాదర్‌బాషా అనే వుంది. ఆరా తీస్తే ఓటరు కార్డు ఖాదర్ బాషా కొడుకు సోహైల్‌ది. కానీ ఆ యువకుడి పేరు బదులు తండ్రి పేరు నమోదైంది. ఈ కార్డు ఓటు వేయడానికి పనికిరాదు.

878 ఓటరు సీరియల్ నంబరు, ఐఏఎక్స్ 3406998 ఎపిక్ నంబరు, 8-248 ఇంటి నంబరుతో అబ్దుల్ రజాక్, వయసు 33 అని ఓటరు పేరు జాబితాలో వుంది. మగ పేరే అయినా లింగం వద్ద స్త్రీ అని, ఫొటో కూడా మహిళదే వుంది. భర్త పేరు మళ్ళీ అబ్దుల్ రజాక్ అనే వుంది. విచారిస్తే అబ్దుల్ రజాక్ భార్య షాకిరా పేరు బదులు ఆమె భర్తది నమోదు చేసినట్టు తేలింది. ఈ ఓటు వినియోగించుకునేందుకు పనికి రాదు.

879 ఓటరు సీరియల్ నంబరు, ఐఏఎక్స్ 3407004 ఎపిక్ నంబరు, ఇంటి నంబరు 5-157 చిరునామాతో మహబూబ్ బాషా, వయసు 19 ఏళ్ళు అని ఓటరు పేరు చేర్చారు. పేరు పురుషుడిదైనా లింగం స్త్రీ అని, ఫొటో మహిళది ముద్రించి వుంది. తండ్రి పేరు చూస్తే మళ్ళీ మహబూబ్ బాషా అనే నమోదైంది. ఆ ఇంట్లో విచారిస్తే ఆ ఓటు మహబూబ్ బాషా కుమార్తె గౌసియా జాస్మిన్‌దని తేలింది. అయితే ఆమె పేరు కాకుండా తండ్రి పేరు నమోదు కావడంతో ఎపిక్ కార్డు నిరుపయోగంగా మారింది.

సీరియల్ నంబరు 880, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3410909, ఇంటి నంబరు 5-156 చిరునామాతో సుల్తాన్, వయసు 34గా ఓటరు పేరు నమోదైంది. పేరు పురుషుడిదైనా లింగం స్త్రీ అని, ఫొటో కూడా మహిళదే వుంది. భర్త పేరు వద్ద సుల్తాన్ అన్న పేరే నమోదైంది. ఇక్కడా అంతే. ఓటరు ఫొటోలో వున్నది సుల్తాన్ భార్య షంషీదా. ఆమె పేరు బదులు భర్త పేరు నమోదైంది. ఈ ఓటు కూడా ఉపయోగించుకునేందుకు వీలు కాకుండా పోయింది.

సీరియల్ నంబరు 881, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3405164, ఇంటి నంబరు 2-26 చిరునామాతో చంద్రశేఖర్ పేరు నమోదైంది. తండ్రి పేరు కూడా చంద్రశేఖర్ అనే వుంది. రోళ్ళు కొట్టే తమిళనాడువాసులని, ఎక్కువ రోజులు సంచారంలోనే వుంటారని చుట్టుపక్కల వారు చెప్పారు. కుటుంబీకులు అందుబాటులో లేకపోవడంతో వీరి వివరాలు తెలియలేదు.

సీరియల్ నంబరు 882, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3405172, ఇంటి నంబరు 1-37 చిరునామాతో ఓటరు పేరు, తండ్రి పేరు రెండూ తంగరాజు అనే నమోదయ్యాయి. ఓటరు లింగం స్త్రీ అని, ఫొటో కూడా యువతిది ముద్రించి వుంది. తమిళనాడుకు చెందిన వలస కార్మికులైన వీరి వివరాలు కూడా తెలియరాలేదు.

సీరియల్ నంబరు 883, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3406964, ఇంటి నంబరు 1-23 చిరునామాతో ఓటరు పేరు, తండ్రి పేరు రెండూ వునుగు గురుస్వామి అని నమోదై వుంది. విచారిస్తే జాబితాలో వున్న ఫొటో గురుస్వామి కుమారుడు వెంకటేశ్‌దని తేలింది. ఓటరు పేరు వద్ద వెంకటేశ్ పేరు కాకుండా తండ్రి గురుస్వామి పేరు నమోదైంది. దీంతో ఈ ఓటు వినియోగానికి పనికిరాకుండా పోయింది.

సీరియల్ నంబరు 884, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3406972, ఇంటి నంబరు 1-43 చిరునామాతో ఓటరు పేరు, తండ్రి పేరు రెండూ సురేష్ బాబు అని ముద్రించి వుంది. ఫొటో మాత్రం మహిళది కనిపిస్తోంది. ఇంటిలో ఆరా తీస్తే ఫొటోలో వున్నది సురేష్ బాబు కుమార్తె అస్మిత అని, ఓటరుగా ఆమె పేరు బదులు తండ్రి పేరు నమోదు చేశారని తెలిసింది. దీంతో ఈ ఓటు కూడా వ్యర్థమైంది.

సీరియల్ నంబరు 885, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3406980, ఇంటి నంబరు 1-45 చిరునామాతో ఓటరు పేరు, తండ్రి పేరు రెండూ పోలినాయుడు అని నమోదైంది. వయసు 23, లింగం స్త్రీ అని వుండడంతో పాటు ఫొటోలో మహిళ వున్నారు. విచారిస్తే ఫొటోలో వున్నది పోలినాయుడు భార్య భువనేశ్వరి అని, ఓటరుగా ఆమె పేరు కాకుండా భర్త పోలినాయుడు పేరు నమోదైందని తేలింది. దీంతో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఆమెకు లేకుండా పోయింది.

సీరియల్ నంబరు 886, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3411816, ఇంటి నంబరు 1-19 అడ్రసుతో ఓటరు పేరు, తండ్రి పేరు రెండూ పి.గోవిందు స్వామి అని ముద్రించి వుంది. ఇంటి వద్దకు వెళ్ళి విచారించగా ఫొటోలో వున్నది గోవిందు స్వామి కుమారుడు నాగరాజు అని, ఓటరుగా అతడి పేరు బదులు తండ్రి పేరు నమోదైందని వెల్లడైంది.

సీరియల్ నంబరు 887, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3414216, ఇంటి నంబరు 7-208-ఎ అడ్రసుతో ఓటరు పేరు, భర్త పేరు రెండూ పి.గంగాధరం అని నమోదయ్యాయి.ఫొటో మాత్రం మహిళది వుంది. ఫొటోలో వున్నది భార్య ప్రమీల కాగా ఆమె పేరు కాకుండా ఓటరుగా భర్త పేరు ఎంటర్ చేశారని తేలింది.

సీరియల్ నంబరు 888, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3414224లతో ఓటరు పేరు, తండ్రి పేరు రెండూ తుక్కాకుల భాస్కర్ రెడ్డి అని నమోదయ్యాయి.ఫొటోలో వున్నది కుమారుడు రోహిత్‌రెడ్డి అని, ఓటరుగా అతడి పేరు కాకుండా తండ్రి పేరు నమోదయ్యాయని తెలిసింది.

సీరియల్ నంబరు 889, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3414471, ఇంటి నంబరు 2-24 చిరునామాతో ఓటరు పేరు, తండ్రి పేరు రెండూ జి.సురేష్ అని వుంది. తర్వాతి వివరాల్లో స్త్రీ అని వుండడంతో పాటు ఫొటోలో కూడా యువతి వుంది. విచారిస్తే ఫొటోలో వున్నది సురేష్ కుమార్తె అశ్విని అని, ఓటరుగా ఆమె పేరు బదులు తండ్రి పేరు నమోదైందని తెలిసింది.

సీరియల్ నంబరు 890, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3414489, ఇంటి నంబరు 7-213 అడ్రసుతో యల్లయ్య, వయసు 18 అని ఓటరు పేరు నమోదైంది. తర్వాతి వివరాల్లో స్త్రీ అని, ఫొటోలో యువతి వున్నారు.ఫొటోలో వున్నది యల్లయ్య కుమార్తె శృతి కాగా ఓటరుగా ఆ యువతి పేరు కాకుండా తండ్రి పేరు నమోదైందని తేలింది.

సీరియల్ నంబరు 891, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3423290, ఇంటి నంబరు 3-92 అడ్రసుతో ఓటరు పేరు, తండ్రి పేరు రెండూ తులసీదాస్ అని నమోదైంది. ఆరా తీయగా ఫొటోలో వున్నది తులసీదాస్ కొడుకు గణేష్ అని, ఓటరుగా గణేష్ పేరు బదులు తండ్రి పేరు నమోదైందని తెలిసింది.

సీరియల్ నంబరు 892, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 3423316, ఇంటి నంబరు 1-19 వివరాలతో ఓటరు పేరు, తండ్రి పేరు రెండూ పి.నగరజు అని నమోదై వుండగా తదుపరి వివరాల్లో స్త్రీ అని, ఫొటో కూడా మహిళదే వుంది. ఆరా తీయగా ఫొటోలో వున్నది నాగరాజ భార్య లలిత అని, ఓటరుగా ఆమె పేరు కాకుండా భర్త పేరు నమోదైందని తేలింది.

గ్రామస్తులకే తెలియని ఓటర్లు


చంద్రగిరి మండలం అగరాల గ్రామంలో పోలింగ్ కేంద్రం నంబరు 123 పరిధిలో పలువురు ఓటర్లు గ్రామస్తులకే తెలియడం లేదు. గ్రామంలో జాబితాను పరిశీలించగా ఓటరు సీరియల్ నంబరు 865తో నమోదైన పేరు అర్థం కావడం లేదు. సందియ తర్వాత పేరు పలకడానికి కూడా వీలు కానంత విచిత్రంగా వుంది. వయసు 23 అని నమోదు కాగా భర్త పేరు కూడా అర్థం కాకుండా వుంది. ఇంటి నంబరు 2-01గా పేర్కొన్నా గ్రామంలో ఆ ఇంటి నంబర్లు లేవు.ఫొటోను కూడా ఎవరూ గుర్తించలేకపోయారు. ఓటరు సీరియల్ నంబరు 866తో నమోదైన ఓటరు పేరు, తండ్రి పేరు రెండూ బాబు మునాఫ్ అని నమోదయ్యాయి. వయసు 54 అని, ఇంటి నంబరు 3-96 అని పేర్కొన్నారు. కానీ ఆ నంబరు ఇంట్లో ఆ పేరు గలవారు లేరు. గ్రామస్తులు కూడా ఫొటోను గుర్తించలేదు. తమకు తెలియదన్నారు. అదే విధంగా ఓటరు సీరియల్ నంబరు 870తో నమోదైన ఓటరు పేరు ప్రసాంగా అని, వయసు 23, తండ్రి పేరు శశికుమార్ అని వుంది. కానీ గ్రామస్తులు వారెవరో తెలియదని చెబుతున్నారు. కనీసం డోర్ నంబరు కూడా లేదు. అగరాల అని గ్రామం పేరు మాత్రమే జాబితాలో నమోదైంది.




ఈ ఓటరును గుర్తించేదెలా?

చంద్రగిరి మండలం రంగంపేట గ్రామం పోలింగ్ కేంద్రం 111 పరిధిలో ఓటరు సీరియల్ నంబరు 207, ఎపిక్ నంబరు ఐఏఎక్స్ 2194322, డోర్ నంబరు 10-1 చిరునామాతో నమోదైన పేరు తికమక పెడుతోంది. ఓటరు పేరు గూప గగలలపజ, వయసు 26, తండ్రి పేరు కలపగక గగరప... అని నమోదైంది. ఫొటోలో వున్న వ్యక్తిని స్థానికులు గుర్తించలేదు. పేర్లు అంతుబట్టడం లేదు.







మరోసారి తిరుమల మీదుగా విమానం



తిరుమల, ఫిబ్రవరి3(ఆంధ్రజ్యోతి):తిరుమల క్షేత్రంపై శనివారం మరోసారి విమానం ప్రయాణించింది. ఆగమశాస్త్రం ప్రకారం వేంకటేశ్వరస్వామి కొలువై ఉన్న క్షేత్రం మీదుగా విమానాలు ప్రయాణించకూడదని టీడీపీ చెబుతోంది. ఈ దిశగా తిరుమలను నోఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని పలుమార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసినప్పటికీ సాధ్యం కాదని కేంద్రం తేల్చిచెప్పింది. అయినప్పటికీ భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని వీలైనంత వరకు విమానాలు తిరుమల మీదుగా ప్రయాణించకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కానీ కొద్ది నెలలుగా తిరుమల క్షేత్రం మీదుగా విమానాలు అప్పుడప్పుడూ ప్రయాణిస్తూనే ఉన్న క్రమంలో భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

తిరుమల మీదుగా శనివారం ప్రయాణిస్తున్న విమానం

మూడేళ్ల చిన్నారిని తల్లిదండ్రులే చంపేశారు!

మంచానికే పరిమితమైన బిడ్డను చూడలేక విరక్తితోనే



చిన్నారి గురుశిల్ప (ఫైల్ ఫొటో)

చిట్టమూరు, ఫిబ్రవరి 3 : పుట్టి మూడేళ్లయినా మంచానికే పరిమితమైన బిడ్డను చూడలేక తల్లిదండ్రులే కాటికి పంపారు. హృదయవిదారమైన ఈ వుదంతం చిట్టమూరు మండలంలో చోటు చేసుకుంది. డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి కథనం మేరకు......చిట్టమూరు చెరువులో గతనెల 24వ తేదీన చిన్నారి మృతదేహం లభ్యమైంది. చిట్టమూరుకే చెందిన ఇద్దరు యువకులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్‌ఐ లక్ష్మీభవాని ఆ మృతదేహాన్ని బయటకు తీయించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.పెళ్లకూరు మండలం తాళవాయిపాడు గ్రామానికి చెందిన సూళ్లూరు గురవయ్య, మమత దంపతులకు మూడేళ్ల క్రితం కూతురు పుట్టింది.ఆమెకు గురుశిల్ప అని పేరుపెట్టారు.చిన్న మెదడు ఎదుగుదల లేకపోవడంతో పాప ఎప్పటికీ మాట్లాడలేదని, నడవలేదని వైద్యులు చెప్పారు.మూడేళ్లుగా పాప మంచంలోనే ఉండిపోవడంతో మానసికంగా కుంగిపోయిన తల్లిదండ్రులు విరక్తితో చంపేయాలని నిర్ణయించుకున్నారు.గత నెల 20వ తేదీన మధ్యాహ్నం గురవయ్య ఇంటిలోనే టవల్ పాప నోటిలో కుక్కి ఊపిరి ఆడనీయకుండా చేసి హత్య చేశాడు. తల్లి ఇంటి బయట కాపలా ఉండగా తండ్రి గురవయ్య చిన్నారిని హత్య చేసినట్లు డీఎస్పీ తెలిపారు.తరువాత మమత స్వగ్రామమైన కోట మార్గంలోని చిట్టమూరు చెరువులో చిన్నారిని తీసుకువచ్చి పడవేసినట్లు తెలిపారు. జనవరి 24వ తేదీ పాప మృతదేహం లభ్యం కావడంతో సీఐ హరికృష్ణ, ఎస్‌ఐలు గోపి, లక్ష్మీభవాని విచారణ చేపట్టారు. నిందితులను అరెస్టు చేసి గూడూరు కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.



కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారితో డాక్టర్ మోహన్‌రెడ్డి

ముగిసిన ఉచిత కంటి వైద్యశిబిరం

చంద్రగిరి,ఫిబ్రవరి3:తొండవాడ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో వారంరోజులపాటు ఎన్ఆర్ఐ డాక్టర్ మల్లం మోహన్‌రెడ్డి, పద్మ దంపతుల సహకారంతో చెన్నై శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి కంటి శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేశారు. శనివారం ముగింపు కార్యక్రమానికి ఎస్వీ మెడికల్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వాసుదేవరెడ్డి, టీడీపీ నాయకుడు గిరిధర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, జీబీకే మూర్తి హాజరయ్యారు. డాక్టర్ మల్లం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో ఎంత ఉన్నతస్థాయికి ఎదిగినా తన పుట్టిన ఊరిని మరచిపోకూడదని, ప్రతి ఒకరూ వారి స్థాయిలో సొంత గ్రామానికి, సమాజానికి ఎంతో కొంతసేవ చేయాలన్నారు. వైద్య సిబ్బందిని, సచివాలయ అధికారులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు.

జగనన్న కాలనీలో నిర్మాణాలు వేగవంతం చేయండి : కలెక్టర్



ఎం.కొత్తపల్లిలో జగనన్న కాలనీని సందర్శిస్తున్న కలెక్టర్, అధికారులు

చంద్రగిరి, ఫిబ్రవరి 3: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ అన్నారు. శనివారం చంద్రగిరి మండలం ఎం.కొత్తపల్లి జగనన్న లే అవుట్‌లోని ఇళ్ల నిర్మాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారీగా సమీక్షతో స్టేజ్ వారీగా ఇళ్ల నిర్మాణంలో పురోగతి ఉండాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో లక్ష్యాలను నిర్దేశిత గడువులోపు సాధించాలని ఆదేశించారు. తిరుపతి నగర పరిధి పేదలకు మంజూరైన 5,924ఇళ్లలో ఆప్షన్ 3కింద చేపట్టిన 4,786 గృహాల్లో మిద్దెస్థాయి, పైకప్పు స్థాయిలో ఉన్న 1,036 గృహాలను త్వరగా పూర్తి చేయాలని, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన లబ్ధిదారులకు పొదుపు సంఘాల నుంచి రుణాలు అందేలా సమన్వయం చేయాలని సూచించారు. లబ్ధిదారులు వారి ఇంటి వద్ద జియో ట్యాగింగ్ ఫొటో దిగి యాప్‌తో అనుసంధానం అయ్యేలా సంబంధిత పంచాయతీ అధికారులు వలంటీర్ల ద్వారా మొబిలైజ్ చేయాలని, ఇంటిపట్టాల రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. సిమెంట్, ఇటుకలు, కంకర యూనిట్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నిషాంత్‌రెడ్డి, గృహ నిర్మాణశాఖాధికారి వెంకటేశ్వరరావు, తిరుపతి నగరపాలక సంస్థ ఉపకమిషనర్ అమరయ్య, హౌసింగ్ డీఈ మోహన్, శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దుర్గసముద్రం సచివాలయంలో తనిఖీలు

తిరుపతి రూరల్, ఫిబ్రవరి 3: దుర్గ సముద్రం సచివాలయాన్ని కలెక్టర్ లక్ష్మీశా తనిఖీ చేశారు. నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను శనివారం ఆయన పరిశీలంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్‌ను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో నిషాంత్‌రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వేంకటేశ్వరరావు, హౌసింగ్ డీఈలు మోహన్ శ్రీరాములురెడ్డి, తిరుపతి రూరల్ ఎంపీడీవో రమేష్‌బాబు, ఆర్ఐ శివ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గ్రామీణ వైద్యుల సమైక్యత శంఖారావం

తిరుచానూరు, ఫిబ్రవరి 3: పీఎంపీలుగా విశిష్ట సేవలు అందిస్తున్న తమను రాష్ట్ర ప్రభుత్వం హెల్త్‌కేర్ ప్రొవైడర్స్‌గా గుర్తించాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు మన్నారు దామోదర్‌రెడ్డి కోరారు. కమ్యూనిటీ హెల్త్ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈ నెల 4న విజయవాడలో గ్రామీణ వైద్యుల సమైక్యత శంఖారావంకు తిరుపతి జిల్లా నంచి పెద్దఎత్తున బస్సుల్లో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డివిజన్ అధ్యక్షులు వేణు, జిల్లా గౌరవాధ్యక్షులు విజయకుమార్, సభ్యులు మంజుల, కల్పన, జాహ్నవి, శశిరేఖ, ప్రేమ్‌కుమార్, ప్రభు, సుబ్రహ్మణ్యం, కుమారస్వామి, రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మామిడితోటల పరిశీలన



మామిడితోటలను పరిశీలిస్తున్న సునీల్

రామచంద్రాపురం, ఫిబ్రవరి 3: మండలంలోని పీపీపురం, బలిజపల్లె గ్రామాల్లోని మామిడి తోటలను ఉద్యానవన శాఖాధికారి సునీల్ శనివారం పరిశీలించారు. మామిడిపూత రాలిపోవడాన్ని రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సస్యరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన రైతులకు వివరించారు.

జగన్‌కు మరో అవకాశం ఇవ్వొద్దు : టీడీపీ



రామచంద్రాపురం, ఫిబ్రవరి 3: ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాల ముంచేశాడని మరో అవకాశం ఇస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని పులివర్తి వినీల్ విమర్శించారు. మండలంలోని అనుపల్లె పంచాయతీలో శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వినీల్‌మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే ప్రజలకు తాయిలాలు ఇచ్చి గెలుపొందాలని ప్రయత్నిస్తున్నారన్నారు. దీనిని ప్రజలు అర్థం చేసుకుని నిజాయితీగా పనిచేసే పులివర్తి నానికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, జిల్లా నాయకులు జనార్ధన్‌చౌదరి, జేడీ జగన్, మాజీ ఎంపీపీ బిందుమాధవి, నాయకులు గిరినాయుడు, దినేష్, సురేంద్రనాయుడు, ప్రకాష్, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దారును సన్మానిస్తున్న మాధవయ్య

రామచంద్రాపురం, ఫిబ్రవరి3: ఆర్‌సీపురం తహసీల్దారుగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన చిన్న వెంకటేశ్వర్లును అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం ఘనంగా సన్మానించారు. జడ్పీటీసీ ఢిల్లీరాణి, భానుకుమార్‌రెడ్డి, డీటీకులిదారాణి, ఆర్ఐ కృష్ణమ్మ, సర్వేయర్ హేమకుమార్, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, మునీంద్ర, సర్పంచ్ మురగయ్య, లక్ష్మీపతి, గంగయ్య పాల్గొన్నారు.



జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దేవర మనోహర్

వైసీపీ ఓటమే ధ్యేయంగా పనిచేయండి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 3: వైసీపీ ఓటమే ధ్యేయంగా పనిచేయాలని జనసేన చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దేవర మనోహర్ పిలుపునిచ్చారు. సీకేపల్లిలో జనసేన కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు సంజీవి హరి అధ్యక్షతన శనివారం జరిగింది. చిట్టతూర్తారు గ్రామానికి చెందిన 50 కుటుంబాల వారు జనసేన పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, నాయకులు పురుషోత్తం, మురళీరెడ్డి, కిషోర్, యువరాజు, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో స్వామీజీల సందడి

• ధార్మిక సదస్సుకు ప్రముఖుల హాజరు



సదస్సులో ప్రసంగిస్తున్న టీటీడీ ఛైర్మన్ కరుణాకర రెడ్డి

తిరుమల, ఫిబ్రవరి3(ఆంధ్రజ్యోతి): తిరుమల ఆస్థానమండపంలో శనివారం ఉదయం శ్రీవేంకటేశ్వర సనాతన ధార్మిక సదస్సు ఘనంగా ప్రారంభమైంది. మూడురోజుల పాటు జరుగనున్న ఈ సదస్సులో పలువురు మఠాధి, పీఠాధిపతులు ధర్మప్రచారం, పరిరక్షణ అంశాలపై అనుగ్రహభాషణంతో పాటు చర్చించనున్నారు. శనివారం 25మంది మఠాధి, పీఠాధిపతులు, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు అనుగ్రహభాషణం చేశారు.తిరుమల పెద్ద, చిన్నజీయర్ స్వాములు, వ్యాసరాజమఠానికి చెందిన భారతి శక్తిపీఠం మాతృశ్రీ రమ్యానంద, విజయవాడకు చెందిన అష్టాక్షరి సంపత్ కుమార రామానుజ జీయర్‌స్వామి, భీమవరానికి చెందిన భాష్యకార సిద్ధాంత పీఠం రామచంద్ర రామానుజ జీయర్, శ్రీనివాసమంగాపురానికి చెందిన లలిత పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి, ఏర్పేడు వ్యాసాశ్రమానికి చెందిన పరిపూర్ణానందగిరి స్వామి, కర్ణాటకలోని కుక్కే సుబ్రహ్మణ్య మఠాధిపతి విద్యాప్రసన్న తీర్థస్వామి, కడప బ్రహ్మంగారి మఠాధిపతి విరజానంద స్వామి, గుంటూరుకు చెందిన విశ్వయోగి విశ్వం, తుని తపోవనానికి చెందిన సచ్చిదానంద సరస్వతి, నెల్లూరుకు చెందిన సత్యానంద ఆశ్రమ హరితీర్థ స్వామి, విజయవాడలోని జ్ఞాన సరస్వతి పీఠానికి చెందిన ప్రకాశానంద సరస్వతి స్వామి, తెనెపల్లికి చెందిన చైతన్య తపోవనం మాతా శివనంద సరస్వతి, మాతా సుశ్రుశానంద, ప్రొద్దుటూరుకు చెందిన శివ దర్శనం మాత, ఉత్తరకాశీకి చెందిన స్థిత ప్రజ్ఞానంద సరస్వతి, విజయవాడకు చెందిన చిదానంద ఆశ్రమం సత్యానంద భారతి, గుంటూరుకు చెందిన శైవ క్షేత్రం శివస్వామి, హైదరాబాద్‌కు చెందిన దేవనాథ రామానుజ జీయర్‌స్వామి, విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి శనివారం సదస్సులో పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు. మఠాధి, పీఠాధిపతుల సలహాలు, సూచనలతో సనాతన హిందూ ధర్మప్రచారాన్ని మరింత గొప్పగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ధార్మిక సదస్సు నిర్వహిస్తున్నట్టు టీటీడీ ఛైర్మన్ కరుణాకరరెడ్డి తెలిపారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ తాను గతంలో ఛైర్మన్‌గా ఉన్నప్పుడు రెండుసార్లు ధార్మిక సదస్సును నిర్వహించి స్వామిజీల సలహాలతో దళితగోవిందం, మత్స్య గోవిందం, గిరిజన గోవిందం వంటి కార్యక్రమాల ద్వారా భగవంతుడిని భక్తుల చెంతకు తీసుకెళ్లామన్నారు. సనాతన హిందూ ధర్మప్రచారాన్ని చిత్తశుద్ధితో ప్రజలకు చేరువ చేస్తున్న టీటీడీపై అవాస్తవ విమర్శల దాడి జరుగుతోందన్నారు.తమవైపు నుంచి ఏవైనా పొరబాట్లుంటే సవరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.సదస్సులో పాల్గొని విలువైన పలు సూచనలు, సలహాలు ఇచ్చిన పీఠాధి, మఠాధిపతులు, స్వామిజీలకు టీటీడీ ఈవో ధర్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమ ప్రారంభంలో టీటీడీ ధార్మిక కార్యక్రమాలపై ఎస్వీబీసీ రూపొందించిన విడియోను ప్రదర్శించారు.

ఓట్ల కోసమే డీఎస్సీ డ్రామా

• తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ వినూత్న నిరసన



చెవిలో కాలీఫ్లవర్స్‌తో నిరసన తెలుపుతున్న నేతలు

తిరుపతి (రవాణా), ఫిబ్రవరి 3: ఓట్ల కోసమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి డీఎస్సీ నోటిఫికేషన్ డ్రామా ఆడుతున్నాడని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు,అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు విమర్శించారు. శనివారం తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాలీ ఫ్లవర్ చెవిలో పెట్టుకుని, నుదుటిపై నామాలు దిద్దుకుని వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులను మభ్యపెట్టేందుకే సీఎం డీఎస్సీ విడుదల చేశారన్నారు. నెల రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ పెట్టుకుని ఇప్పుడు డీఎస్సీ ప్రకటించడంలో ఆంతర్యమేమిటో అర్థం చేసుకోవాలన్నారు. ఏటా 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్రంలో 58వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీని ప్రకటిస్తానని చెప్పి ఐదేళ్ల మోసం ఉత్తుత్తి ప్రకటనలతో మోసం చేశారని తెలిపారు. ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని, కొందరు గంజాయి, డ్రగ్స్, మద్యానికి బానిసలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు కృష్ణయాదవ్, హేమంత్ రాయల్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో మూడు డీఎస్సీల ద్వారా వేలాది టీచరు పోస్టులను భర్తీ చేశారని అన్నారు. మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పిన జగన్ ప్రతి మాటను తప్పుతూ యువత, నిరుద్యోగుల భవిష్యత్తును నిర్వీర్యం చేశాడన్నారు. అనంతరం మెగా డీఎస్సీ నోటిఫికేషన్, క్యాబినెట్ నిర్ణయ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆర్‌పీ శ్రీనివాసులు, పెరుమాల్ మధుబాబు, తోట వాసు, కరణం సందీప్, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, రఫీ, శ్రీరామ్ బాబి, గోపి, దిలీప్ రాయల్, లోకేష్ రాయల్, జేడీ ప్రసాద్, గాలి పవన్, తిరుమల, యువత అధ్యక్షుడు రాఘవ, సంతోష్, నవీన్, జయకృష్ణ, వంశీ, నాగరాజు, మునిరాజా, రాజేష్, ప్రసాద్, లీలా, హరి పాల్గొన్నారు.



డీఎస్సీ నోటిఫికేషన్, క్యాబినెట్ నిర్ణయ ప్రతుల దగ్ధం

'ఆధిపత్య కులాలు బీసీలను అణచివేస్తున్నాయి'



ఐక్యత చాటుతున్న బీసీ సంఘాల నేతలు

తిరుపతి(తిలక్‌రోడ్), ఫిబ్రవరి 3: స్వతంత్ర భారతంలో సమాజ నిర్మాణానికి ఉపయోగపడిన బీసీ కులాలను ఆధిపత్య కులాలు అణచివేస్తున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం గత ఏడాది డిసెంబరు 7న ఇచ్ఛాపురం నుంచి మరో స్వాతంత్ర్య పోరాట రథయాత్రను ప్రారంభించామన్నారు. 99 నియోజకవర్గాల ప్రజలను చైతన్యం చేస్తూ 100వ నియోజకవర్గమైన తిరుపతిలో భారీ బహిరంగ సభతో ముగింపు చేస్తున్నామన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఐదు అసెంబ్లీ స్థానాలను బీసీలకు ఇవ్వాలన్నారు. లేకపోతే బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని పల్లెనిద్ర, రచ్చబండ కార్యక్రమాలతో వివరిస్తామన్నారు. ఆదివారం ఇందిరా మైదానం వేదికగా ప్రజాసింహగర్జన సభను నిర్వహిస్తున్నామని, ఎంపీలు బీదా మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య హాజరయ్యే ఈ సభకు బీసీలు పెద్దయెత్తున తరలిరావాలని కోరారు. బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నా రామచంద్రయాదవ్ మాట్లాడుతూ బీసీల్లోని వృత్తి కులాలకు తీరని అన్యాయం జరుగుతోందని, 139 కులాలు అభివృద్ధికి నోచుకోక వెనుకబడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో బీసీ సామాజిక వర్గ ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకానమ్మ, అశోక్ సామ్రాట్ యాదవ్, ఆనంద్ యాదవ్, జయరాం యాదవ్, జగన్నాథం, మాసూమ్, రఫీ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల చోరీ ముఠా అరెస్టు



రికవరీ చేసిన వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ పరమేశ్వర రెడ్డి

రేణిగుంట, ఫిబ్రవరి3: దిచక్ర వాహనాల చోరీ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 41 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసుకున్న వాహనాలతో పాటు నిందితులను శనివారం మీడియాకు చూపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. రైల్వేకోడూరు ప్రాంతానికి చెందిన కలిశెట్టి సుబ్రమణ్యం, జి.సుబ్రమణ్యం, తమిళనాడు అంబత్తూరు ప్రాంతానికి చెందిన సయ్యద్ అబ్దుల్ కరీమ్ పాతనేరస్తులు. వీరు ముగ్గురూ రేణిగుంట, తిరుపతి రైల్వే స్టేషన్ల వద్ద పార్కింగ్ చేసివున్న ద్విచక్రవాహనాలు, అలిపిరి స్కూటర్ పార్కింగ్, కోడూరులోని పార్కింగ్ ప్రాంతాలలో వున్న ద్విచక్రవాహనాలను చోరీలు చేసి విక్రయించి సొమ్ము చేసుకొనేవారు. ఇటీవల ద్విచక్రవాహనాల చోరీలపై పోలీసులు నిఘా పెంచారు. ఈ క్రమంలో డీఎస్పీ భవ్యకిషోర్ రేణిగుంట ప్రధాన రహదారుల్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నిందితులు ముగ్గురి వాహనాలను తనిఖీ చేశారు. వారి వాహ నాలకు ఎలాంటి రికార్డులు లేకపోవడంతో అదుపులోకి తీసుకున్నారు. విచారణ చేయగా రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 13, తిరుపతిఈస్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 11, అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 12, కోడూరు పోలీసు స్టేషన్ పరిధిలో 5 మోటర్ సైకిళ్లను చోరీ చేసినట్లు తేలింది. చోరీ చేసిన వాహనాల విలువ రూ20.15 లక్షలు ఉంటుంది. నిందితులపై చోరీలతో పాటు పీడీ యాక్టును నమోదు చేసి కోర్టుకు తరలించారు. అనంతరం మోటర్ సైకిళ్ల దొంగలను అదుపులోకి తీసుకున్న పోలీసులకు ప్రశంసాపత్రాలను అందించారు. అదనపు ఎస్పీ విమలకుమారి, డీఎస్పీ భవ్యకిషోర్, సీఐలు సుబ్బారెడ్డి, సుబ్బరాయుడులతో పాటు సోమశేఖర్, బరోష, సూర్యనారాయణ, మణి, గౌరీనాయుడు, జిలానిపీరా, శీను, మునిక్రిష్ణ, యూసఫ్‌బాష, రాజశేఖర్ తదితరులను ఎస్పీ అభినందించారు.

ఇతర మతాల వాళ్లనే భక్తులుగా మార్చుకునే గొప్ప స్వామి శ్రీవారు

• రమ్యానంద భారతి

తిరుమల, ఫిబ్రవరి3(ఆంధ్రజ్యోతి): ఏ మతం వారినైనా తన భక్తులుగా చేసుకునే శక్తి వేంకటేశ్వరస్వామికి ఉందని రాయలచెరువుకు చెందిన భారతి శక్తిపీఠం రమ్యానంద భారతి అన్నారు. తిరుమల ఆస్థాన మండపంలో శుక్రవారం జరిగిన ధార్మిక సదస్సులో ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఓ మహమ్మదీయ భక్తుడు ఫోన్ చేసి తమకు శ్రీవారిసేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. శ్రీవారి అష్టదళపాదపద్మారాధనకు వినియోగించే స్వర్ణ పుష్పాలను కూడా మహమ్మదీయ భక్తుడే విరాళంగా ఇచ్చారనే విషయాన్ని ప్రస్తావించారు.

అన్యమతస్థుల సేవలు అవసరం లేదు

- బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి -

తిరుమల, ఫిబ్రవరి3(ఆంధ్రజ్యోతి): అన్యమతస్థులను తిరుమలలో శ్రీవారి సేవకు అనుమతించాలంటూ డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఓ భక్తుడు కోరిన క్రమంలో టీటీడీ ఈవో పరిశీలిస్తామని చెప్పడాన్ని ఖండిస్తున్నట్లు బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు.ముస్లిం మతంలో శ్రీవారి భక్తులున్నారని, వారికి శ్రీవారిసేవ చేసుకునే అవకాశం కల్పించాలంటూ తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన హుస్సేన్‌బాషా శుక్రవారం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం ద్వారా కోరిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఈవో బదులిచ్చిన క్రమంలో బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి శనివారం ఓ వీడియో ద్వారా స్పందించారు. ఆ వ్యాఖ్యలను ఈవో వెనక్కి తీసుకోవాలన్నారు.టీటీడీ ఈవో ఇష్టానుసారం ప్రకటనలు చేస్తే ఎలా సరిపోతుందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అన్యమతస్థులను శ్రీవారిసేవకు వినియోగించే వీలులేదని టీటీడీని హెచ్చరిస్తున్నామన్నారు.టీటీడీ జీతం తీసుకుంటూ కనీసం శనివారంరోజున హారతి, ప్రసాదం తీసుకోకుండా చాలా మంది అన్యమతస్థులు పనిచేస్తున్నారని, వారిని విధుల నుంచి తప్పించి ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

చిత్తూరులో నేడు కె.సభా శతజయంతి సదస్సు

చిత్తూరు కల్చరల్, ఫిబ్రవరి 3 :ప్రఖ్యాత రచయిత కె.సభా శతజయంతి సదస్సును ఆదివారం చిత్తూరు బైపాస్ రోడ్డులో గల కట్టమంచి బాలకృష్ణారెడ్డి మ్యాంగో భవనంలో కేంద్ర సాహిత్య అకాడమీ సహకారంతో నిర్వహించనున్నట్లు చిత్తూరు జిల్లా రచయితల సంఘం ఓ ప్రకటనలో తెలిపింది. రచయిత్రి కె.రామలక్ష్మి అధ్యక్షతన జరిగే ప్రారంభ సమావేశంలో సి.మృణాళిని స్వాగతోపన్యాసం చేస్తారు. కె. బాలకృష్ణారెడ్డి గౌరవ అతిథిగా పాల్గొనే ఈ సమావేశంలో రచయిత మధురాంతకం నరేంద్ర కీలకోపన్యాసం చేస్తారు. అనంతరం ఎస్వీయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కిరణ్ క్రాంత్ చౌదరి అధ్యక్షతన జరిగే మొదటి సమావేశంలో కె.సభా కథా సాహిత్యంపై డి.రాజేశ్వరమ్మ,జీవితం-సాహిత్యంపై పాయసం సుబ్రమణ్యం, బాల సాహిత్యంపై పత్తిపాక మోహన్ పత్ర సమర్పణ చేస్తారు. మధ్యాహ్నం కాసిమ్ అలీ ఖాన్ అధ్యక్షతన జరిగే రెండవ సమావేశంలో కె.సభా నవలలపై జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, కవిత్వ రచనలపై పలమనేరు బాలాజి, నాటికలపై ఎంఆర్ అరుణకుమారి పత్ర సమర్పణ చేస్తారు. సాయంత్రం జరిగే ముగింపు సమావేశానికి డి.అశోక్ కుమార్ గౌరవ అతిథి కాగా వనపల హరికృష్ణారెడ్డి అధ్యక్షత వహిస్తారు. కె.వేణుగోపాల్ సమాపన ప్రసంగం వుంటుంది.కవులు, రచయితలు, కళాకారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

రేపటి నుంచి ఇంటర్ ప్రయోగ పరీక్షలు

తిరుపతి(విద్య), ఫిబ్రవరి 3 : ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు ఈనెల 5నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయి. నాన్ జంబ్లింగ్ విధానంలో జరిగే ఈ పరీక్షలకు జిల్లాలో జనరల్ విభాగంలో(సీనియర్ ఇంటర్) 22,454మంది, ఒకేషనల్ విభాగంలో(ప్రథమ, ద్వితీయ) 2,353మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆర్ఐవో జీవీ ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. ఉదయం 9-12, మధ్యాహ్నం 2-5గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించే ఈ పరీక్షలకు జనరల్‌లో 120, ఒకేషనల్‌లో 22 కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 5నుంచి 20వ తేదీ వరకు ఒక్కో స్పెల్‌లో ఐదు రోజుల చొప్పున మూడు స్పెల్స్‌లో ఒకేషనల్ పరీక్షలు, ఇదేనెల 11నుంచి 20వ తేదీ వరకు రెండు స్పెల్స్‌లో జనరల్ కోర్సులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

ఐఎన్‌టీయూసీ ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గం

తిరుపతి(తిలక్‌రోడ్), ఫిబ్రవరి 3: ఐఎన్‌టీయూసీ ఉమ్మడి జిల్లా కొత్త కార్యవర్గాన్ని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల అధ్యక్షుడు రత్నకుమార్ ప్రకటించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ యూనియన్‌ను బలోపేతం చేసేందుకు, కొత్త సభ్యత్వ నమోదుకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని తెలిపారు. మురళీధర్ ప్రధాన కార్యదర్శిగా, రంజిత్‌కుమార్ సంయుక్త కార్యదర్శిగా కొనసాగుతారని ప్రకటించారు.



తిరుమలకు కాలినడకన వెళుతున్న జీవన్ కుమార్ రెడ్డి

చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని..

తిరుమలకు దివ్యాంగుడి పాదయాత్ర

తిరుపతి రూరల్, ఫిబ్రవరి 3: టీడీపీ అధినేత చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని ఓ దివ్యాంగుడు తిరుమలకు కాలినడకన వెళ్లి మొక్కుకున్నాడు. పెరుమాళ్లపల్లెకు చెందిన టీడీపీ అనుబంధ దివ్యాంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీవన్ కుమార్ రెడ్డి శ్రీవారి మెట్టు మార్గాన శనివారం తిరుమలకు కాలి నడకన వెళ్లి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు పెళ్లి కానుక రూ. 1.5 లక్షలు ఇస్తానని ఎన్నికల్లో జగన్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. తీరా మూడేళ్ల గడిచాక పది పాసైన వారికే కానుక ఇస్తాననని మోసం చేశారని విమర్శించారు. ఇకపై ప్రతి శనివారం తిరుమలకు కాలి నడకన వెళ్లి చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని శ్రీవారిని వేడుకుంటానని జీవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



తిరుపతి రూరల్, ఫిబ్రవరి 3: పాకాల మండలం దామలచెరువుకు చెందిన అహ్మద్ బాషా లివర్ సమస్యతో బాధపడుతుండడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.10 లక్షలు మంజూరైంది. దీనికి సంబంధించిన చెక్కును అహ్మద్‌బాషా సతీమణి రజియాకు శనివారం తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందించారు.

ముక్కంటి ఆలయంలో రహస్య విచారణ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భద్రత వైఫల్యంపై నిఘా అధికారులు రహస్యంగా విచారణ చేసినట్లు సమాచారం. బాలుడు అర్ధరాత్రి ఆలయ ప్రకారం దాటడంపై ఎస్పీ పరమేశ్వరరెడ్డి స్థానిక పోలీసు అధికారులను ఆరా తీశారు. ఆ తర్వాత మతపరమైన అంశాలపై విచారించే ఇంటెలిజెన్స్ రహస్య బృందం తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి చేరుకుంది. భద్రత లోపాలపై అధ్యయనం చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు సమాచారం.

ఇంకా జీతాలు పడలే..!

చిత్తూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 3: ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలిస్తారు. నెల ప్రారంభమై.. మూడ్రోజులు గడిచినా ఇంకా 60 శాతం మందికి జీతాలు అందలేదు. రెవెన్యూ, పోలీసు, వైద్య, ఆరోగ్య, న్యాయ విభాగ అధికారులకు శుక్రవారం, ఖజానా ఉద్యోగులకు శనివారం జీతాలు పడ్డాయి. జిల్లావ్యాప్తంగా 22,748 మంది ఉద్యోగులు వివిధశాఖల్లో పనిచేస్తుండగా, వీరికి జీతాల రూపేణ ప్రభుత్వం రూ.113.74 కోట్లు ప్రతినెలా చెల్లిస్తుంది.

పెన్షనర్లవీ ఎదురుచూపులే..

పెన్షనర్లకు కూడా ఎదురుచూపులే మిగిలాయి. ఇప్పటివరకు ఒక్కరికి కూడా పెన్షన్ సొమ్ము అందలేదు. 4న ఆదివారం, 5న సోమవారం జీతాలు పడే అవకాశం లేదు. 6న సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా రూ.4,000 కోట్లు జమయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత ఏడు లేదా ఎనిమిదో తేదీల్లో మాత్రమే ఉద్యోగులకు, పెన్షన్‌దారులకు వేతనాలు, పెన్షన్లు పడతాయని ఖజానాశాఖ అధికారులు భావిస్తున్నారు.

తిరుపతిని రాజధానిగా ప్రకటించండి

చింతామోహన్

రేణిగుంట,ఫిబ్రవరి3: రాష్ట్రానికి తిరుపతిని రాజధానిగా ప్రకటించాలని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ డిమాండ్ చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శనివారం సాయంత్రం రేణిగుంట బస్టాండుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మొదట కర్నూలు, హైదరా బాదు, ఇప్పుడు ఏదో తెలియడం లేదన్నారు. కేంద్ర విద్యాసంస్థలతో పాటు వందకు పైగా కళాశాలలు, కండలేరు ప్రాజెక్టు ద్వారా తాగునీటి సౌకర్యం, విమానాశ్రయం, నాలుగువైపులా రైలు మార్గాల జంక్షన్ ఉందన్నారు. ఏర్పేడు -వెంకటగిరి మార్గంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ఇన్ని సౌకర్యాలున్న తిరుపతిని రాజధానిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రేణిగుంట మండల అధ్యక్షుడు వీఆర్ రావణన్ పాల్గొన్నారు.

అభివృద్ధి చేసివుంటే... దొంగ ఓట్లు ఎందుకు? : టీడీపీ



తిరుపతి, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వం తిరుపతిలో అభివృద్ధి చేసివుంటే దొంగ ఓట్లు అవసరం ఎందుకని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ప్రశ్నించారు. నాలుగేళ్లుగా తిరుపతిలో ఎన్నికలన్నీ దొంగ ఓట్లతోనే జరిగాయని ఆరోపించారు. శనివారం ఆమె నివాసంలో పార్టీ నేతలతో కలసి మీడియాతో మాట్లాడారు. దొంగ ఓట్ల వ్యవహారంలో 22 మంది అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుందన్నారు. కొత్తగా వచ్చిన అధికారులైనా పారదర్శకంగా వ్యవహరించాలని హితవు పలికారు. శ్రీవారి సేవలో అన్యమతస్థులకు అవకాశం కల్పిస్తామని టీటీడీ ఈవో ధర్మారెడ్డి చెప్పడమేమిటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం విడుదల చేసింది మెగా డీఎస్సీ కాదని, దగా డీఎస్సీ అని ఎద్దేవా చేశారు. ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం జగన్ రెడ్డికే దక్కిందని విమర్శించారు. కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, దంపూరి భాస్కర్, బుల్లెట్ రమణ, సుధాకర్ రెడ్డి, మహేష్ యాదవ్, ఊట్ల సురేంద్రనాయుడు, కరాటే చంద్ర, ఆముదాల తులసీరాం, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారు : టీడీపీ



టీడీపీ నాయకులు వూకా విజయకుమార్, శ్రీధర్‌వర్మ, యశ్వంత్‌రెడ్డి, జగన్నాథం, రాజయ్య, మనోహర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి(తిలక్‌రోడ్), ఫిబ్రవరి 3: వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని టీడీపీ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు నరసింహయాదవ్ విమర్శించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో వనరులు అన్ని దోపిడీకి గురయ్యాయని తెలిపారు. అరాచకం రాజ్యమేలుతోందని దుయ్యబట్టారు. టీడీపీ రాష్ట్రానికి కంపెనీలు, పెట్టుబడులు తీసుకువస్తే జగన్ గంజాయి తెచ్చాడని విమర్శించారు. తిరుపతిలో యువత విచ్చలవిడిగా గంజాయి తాగుతున్నారని, ఎమ్మెల్యే గంజాయిపై నగరం మొత్తం కలియదిరిగి ఏమి సాధించారో చెప్పాలని ప్రశ్నించారు. ఇటీవల తిరుపతిలో హత్యలన్నీ గంజాయి మత్తులో జరిగినవేనని ఆరోపించారు. గంజాయి స్మగ్లింగ్‌లో పోలీసులు కూడా భాగస్వామ్యం కావడం సిగ్గుచేటన్నారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ పట్టుబడడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో

అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

● మత్తు పదార్థాల అక్రమ రవాణా అరికట్టాలి : ఎస్పీ



తిరుపతి(నేరవిభాగం), ఫిబ్రవరి 3: ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మరింత అప్రమత్తంగా ఉండాలని, అసాంఘిక శక్తుల పట్ల జాగ్రత్తగా ఉంటూ సారా, మత్తు పదార్థాల అక్రమ రవాణా లేకుండా చూడాలని ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఎస్ఈబీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఎస్ఈబీ ఏఎస్పీ రాజేంద్రతో కలిసి ఎస్ఈబీ అధికారులతో నేర సమీక్ష నిర్వహించారు. పోలీసు అతిథిగృహంలోని సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో సారా తయారీదారులు, రవాణాదారులను గుర్తించాలన్నారు. గంజాయి వినియోగదారులు, విక్రేతలు, సరఫరాదారులు, స్మగ్లర్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలు రానున్నందున మరింత పటిష్టంగా నిఘా చర్యలు ఉండాలన్నారు. సరిహద్దుల్లో అవసరమైన ప్రాంతాల్లో నూతన చెక్‌పోస్టులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తిరుపతి ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, గూడూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, జిల్లాలోని ఎస్ఈబీ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

అందరూ పరిశుభ్రత పాటించాలి



కళాశాల ఆవరణను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు) ఫిబ్రవరి 3: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని పద్మావతి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణమ్మ కోరారు. కాలేజీలో శనివారం పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు, ఉద్యోగులు కాలేజీ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కృష్ణవేణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి పేకమేడలా కూలిపోతుంది

● కాంగ్రెస్ ఎంపీ డీకే సురేష్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
● బీజేపీ నేత సుధాకర్‌రెడ్డి



మీడియాతో సుధాకర్‌రెడ్డి

తిరుపతి (తిలక్‌రోడ్), ఫిబ్రవరి 3: ఇండియా కూటమి కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని బీజేపీ కర్ణాటక, తమిళనాడు కోఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి విమర్శించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ వెస్ట్ బెంగాల్‌లో జోడోయాత్ర చేస్తుంటే పార్లమెంట్‌లో కర్ణాటక ఎంపీ డీకే సురేష్ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. దక్షిణ, ఉత్తర భారత్ అని సంబోధిస్తూ దేశ సమగ్రతకు భంగం వాటిల్లేలా వ్యాఖ్యలు చేయడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ విభజించు, పాలించు సిద్ధాంతానికి ఈ వ్యాఖ్యలు నిదర్శనమన్నారు. నైతికంగా ఎంపీ పదవిలో ఉండే అర్హత ఆయన కోల్పోయారని దుయ్యబట్టారు. తక్షణం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై పార్లమెంటు ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు చేస్తున్నామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల వల్లే దేశంలో పెట్రోల్, డీజిల్ భారం పడిందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ చాణిక్యంతో పలు దేశాలు భారత్‌కు స్నేహ హస్తం అందిస్తున్నాయన్నారు. ఢిల్లీలో షర్మిల చేస్తున్న నిరసన దీక్షకు చంద్రబాబు, సీఎం జగన్ సమాధానం చెప్పాలన్నారు. ఏపీలో జనసేనతో పొత్తు కొనసాగుతుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల పొత్తులపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోలా ఆనంద్, డాక్టర్ నరేష్, విజయకుమార్, నవీన్, దామోదర్‌రెడ్డి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

యోగా సాధనతో మానసిక వికాసం



మాట్లాడుతున్న డాక్టర్ వాసుదేవ, పక్కనే టీచర్లు

తిరుపతి(విద్య), ఫిబ్రవరి 3: రోజూ యోగా సాధన చేయడం ద్వారా మానసిక వికాసం సాధించవచ్చునని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ పీవీ వాసుదేవ పేర్కొన్నారు. ఎంఆర్ పల్లెలోని భాష్యం స్కూల్‌లో శనివారం ఫిజికల్ ఎడ్యుకేషన్‌పై పేరెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యోగా, ఏరోబిక్స్ వంటివి సాధన చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఆచరించడం వల్ల ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో పలు ఆసనాలు చేయించారు. జోనల్ ఇన్‌చార్జి లక్ష్మణ్, ప్రిన్సిపాల్స్ నేతాజి, శ్రీనివాసులు, లిటిల్ ఛాంప్స్ హెచ్ఎం పాల్గొన్నారు.

క్రీడా సముదాయ పనుల పరిశీలన



తిరుపతి (కొర్లగుంట), ఫిబ్రవరి 3: తిరుపతి స్మార్ట్ నిధులతో నిర్మిస్తున్న క్రీడా సముదాయ తుది దశ పనులను నగర కమిషనర్ అదితిసింగ్ శనివారం పరిశీలించారు. త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. టెన్నిస్, స్నూకర్, షటిల్ కోర్టులు, ఇండోర్ క్రికెట్ పిచ్, క్యారమ్స్, జిమ్ అమరిక పనులు నాణ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, ఎయికామ్ ప్రతినిధి బాలాజీ, డీఈ రాజు ఆమె వెంట ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కోసం భవనాల పరిశీలన



భవనాలను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఫిబ్రవరి 3: ఈవీఎంలను భద్రపరచడం, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల కోసం అవసరమైన భవనాలను కలెక్టర్ లక్ష్మీశా శనివారం పరిశీలించారు. ఎస్వీయూ, వెటర్నరీ, అగ్రికల్చర్ యూనివర్సిటీల్లోని పలు భవనాలను పరిశీలించారు. అనంతరం ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ శ్రీకాంత్‌రెడ్డితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జేసీ శుభం బన్సల్, డీఆర్వో పెంచల్ కిశోర్, ఆర్డీవో నిషాంత్‌రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అర్బన్ తహసీల్దార్ అశోక్‌రెడ్డి, ఆర్ఎస్ డీటీ రామచంద్రారెడ్డి, మండల సర్వేయరు వెంకటరమణ, యూనివర్సిటీ ఇంజినీర్ తాండవకృష్ణ పాల్గొన్నారు.

మళ్లీ హత్యాకాండకు సిద్ధమవుతున్న జగన్ : టీడీపీ



సిద్ధం పోస్టర్లను చూపుతున్న ఆర్సీ మునికృష్ణ, ఊట్ల సురేంద్రనాయుడు

తిరుపతి(తిలక్‌రోడ్), ఫిబ్రవరి 3: బాబాయ్‌ను హత్య చేయడం ద్వారా వచ్చిన సానుభూతితో 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ మళ్లీ మరో హత్యాకాండకు సిద్ధమవుతున్నారని టీడీపీ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్రనాయుడు ఆరోపించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ అభివృద్ధి బాటను మరచిన సీఎం జగన్ సొంత చెల్లెలు షర్మిల, తల్లి విజయమ్మ, వివేకా కూతురు సునీత హత్యకు కుట్ర చేసి, తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారన్న అనుమానం కలుగుతోందన్నారు. బాబాయి హత్య విషయంలో నేరారోపణలు ఎదుర్కొంటున్న అవినాష్‌రెడ్డిని కాపాడటానికి లాబీయింగ్ ద్వారా బెయిల్ తెచ్చిన జగన్, తనపై విశాఖ ఎయిర్‌పోర్టులో కోడికత్తితో దాడి చేసిన దళిత సామాజిక వర్గానికి చెందిన శ్రీనుకు బెయిల్ రాకుండా చేస్తున్నారని అన్నారు. షర్మిల, సునీత, విజయమ్మకు ఏ ఆపద జరిగినా దానిపూర్తి బాధ్యత జగన్‌దేనన్నారు. పులివెందుల నుంచి ఎవరైనా పోటీ చేస్తే అంతు చూసేందుకు వెనుకాడనని రాష్ట్రవ్యాప్తంగా సిద్ధం పోస్టర్లను పెట్టారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు రక్షణ కరువైందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి భారీ మెజార్టీతో గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు ఆనంద్‌యాదవ్, జగన్నాథం, మునిచంద్ర, విశ్వనాథం, సుధాకర్‌రెడ్డి, నాగప్రతాప్ పాల్గొన్నారు.

రుయాలో కలెక్టర్ తనిఖీలు

● విభాగాల వారీగా పరిశీలించి సేవల గురించి ఆరా



రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

తిరుపతి సిటీ, ఫిబ్రవరి 3 : కలెక్టర్ లక్ష్మీశా శనివారం రుయా ఆస్పత్రిని తనిఖీ చేశారు. అత్యవసర విభాగం, మెడిసిన్ వార్డులను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని వారికి చక్కటి వైద్యం అందించాలని డ్యూటీ డాక్టర్లను ఆదేశించారు. మెడిసిన్ వార్డులో రోగులు ఉపయోగించే మరుగుదొడ్లను పరిశీలించారు. కొన్ని వాష్ బేసిన్‌లు విరిగిపోవడం, కొళాయి పైపులు పగిలిపోయి ఉండడం చూసి, వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. రోగులకు చేస్తున్న పరీక్షలను పరిశీలించారు. అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులను హెచ్చరించారు. చిన్నపిల్లల వార్డులో నవజాత శిశువులను పరిశీలించారు. వారికి అందుకున్న వైద్య సదుపాయాల గురించి ఆ విభాగాధిపతులను అడిగి తెలుసుకున్నారు.పరిపాలనా భవనంలో వైద్యాధికారులతో సమావేశమయ్యారు. పేదలకు ప్రభుత్వాస్పత్రుల్లో కార్పొరేటు వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తోందని, దానికి తగినట్లు వైద్యులు పనిచేయాలని సూచించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్, ఎంఎస్ డాక్టర్ రామ్, టీబీవో ప్రత్యేకాధికారి డాక్టర్ జయచంద్రారెడ్డి, ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, ప్రసూతి ఆస్పత్రి, ఈఎస్ ఐ ఆస్పత్రుల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

జీతాలు ఇప్పించండి

ఏజన్సీ నిర్వాహకులు తమకు తక్కువ జీతమిస్తూ ఎక్కువ పని చేయించుకుంటున్నారని రుయాస్పత్రిలో పనిచేసే పారిశుధ్య కార్మికులు కలెక్టర్ లక్ష్మీశ దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనల మేరకు జీతాలు ఇవ్వడం లేదని, పీఎఫ్, ఈఎస్ఐ వంటివి చెల్లించడంలేదని బోరున విలపించారు. ప్రశ్నిస్తే కార్మికుల మధ్య గొడవలు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. సమగ్ర విచారణ జరిపి సమస్య పరిష్కరించాలని ఆయన రుయా సూపరింటెండెంట్ రవిప్రభు, సీఎస్ఆర్ఎంవో లక్ష్మానాయక్‌ను ఆదేశించారు.

అంతంత మాత్రంగానే పట్టించుకుంటున్నారు..

'నా బిడ్డ ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఇక్కడకు తీసుకు వచ్చా.. ఇక్కడ అంతంత మాత్రంగానే పట్టించుకుం టున్నారు.. పైగా రక్తం బయటి నుంచి కొని తెచ్చుకోవాలని వైద్యులు చెబుతున్నారు' అని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడి తండ్రి భాస్కర్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. 'కొన్ని మందులు కూడా బయటి నుంచి తీసుకురమ్మంటున్నారు. మందులైతే అప్పు చేసి తీసుకొచ్చాను.. రక్తం ఎక్కడ తేవాలో అర్థం కావడం లేదు' అని చెప్పడంతో కలెక్టర్ వెంటనే స్పందించి ఆయన కుమారుడిని పూర్తి ఆరోగ్యవంతుడిని చేసే బాధ్యత మీరే తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.

పద్మావతి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి



పద్మావతి జూనియర్ కాలేజీలో ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఫిబ్రవరి 3: పద్మావతి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి చలపతి డిమాండ్ చేశారు. అటెండెన్స్ సాకుతో 37 మంది విద్యార్థినులను కాలేజీ నుంచి ఇంటికి పంపడాన్ని నిరసిస్తూ శనివారం కాలేజీలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆందోళన చేపట్టారు. చలపతి మాట్లాడుతూ ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించడానికి అక్టోబరులో నోటిఫికేషన్ విడుదలైందన్నారు. నవంబరు వరకూ గడువు విధించారని చెప్పారు. విద్యార్థులు ఎవ్వరికైనా అటెండెన్స్ లేకుంటే ప్రస్తుతానికి పరీక్ష ఫీజు కట్టించుకోవాలని ప్రభుత్వం సూచించిందన్నారు. అవసరమైతే ఫిబ్రవరి వరకూ అటెండెన్స్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కోరిందన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా పద్మావతి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నారని, దీని వల్ల 37 మంది పేద విద్యార్థులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, జిల్లా కార్యదర్శి ప్రవీణ్, నాయకులు పాల్గొన్నారు.

33 మంది తహసీల్దార్లకు పోస్టింగ్

తిరుపతి(కలెక్టరేట్), ఫిబ్రవరి 3: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇతర జిల్లాల నుంచి తిరుపతి జిల్లాకు కేటాయించిన 31మంది తహసీల్దార్లకు పోస్టింగ్స్ ఇస్తూ శనివారం రాత్రి కలెక్టర్ లక్ష్మీశా ఆదేశాలు జారీ చేశారు. ఇక జిల్లాలో ఉన్న మరో ఇద్దరు తహసీల్దార్లను బదిలీ చేశారు. ఇందులో కె.సాంబశివరావు(వెంకటగిరి), జి.నాంచారయ్య(ఓజిలి), కె.శ్రీనివాసశర్మ(చిట్టమూరు), కె.కల్యాణి(సూళ్లూరుపేట), జి.శ్రీనివాస్(డక్కిలి), బీవీ ఆర్‌సీహెచ్ ప్రసాద్ (దొరవారిసత్రం), డి.నాగరాజరావు(కోట), జి.కరుణకుమార్(గూడూరు), కె.పుల్లారావు(బాలాయపల్లి), ఎస్.వెంకటనరసింహరావు(వాకాడు), కేవీఆర్‌వీ ప్రసాద్(పెళ్లకూరు), ఎం.బాలకిషన్(బీఎన్‌కండ్రిగ), పి.ఉషారాణి(ఆర్‌సీపురం), జి.మారుతి (చంద్రగిరి), బి.వాణిశ్రీ(పాకాల), జి.నాగరాజు(చిన్నగొట్టిగల్లు), కె.నరసింహారావు(కలెక్టర్ కార్యాలయం, తిరుపతి), కె.శ్రీనివాస్ గౌడ్(పుత్తూరు), డి.హుస్సేన్ సాహెబ్(పిచ్చాటూరు), కె.రామాంజనేయులు(సత్యవేడు), పి.శరత్(శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయ ఏవో), ఏ.నాగేశ్వరరావు(తిరుపతి అర్బన్), వి.రాజసింహ(వడమాలపేట), డి.ఉదయ్‌భాస్కర్(ఏర్పేడు), పి.శంకర్‌రావు(నారాయణవనం), ఎంవీఎస్ నారాయణరెడ్డి(రేణిగుంట), వై.ఉదయభారతి(వరదయ్యపాళెం), బి.శ్రీధర్‌రావు(స్పెషల్ తహసీల్దారు, దేవాదాయశాఖ, తిరుపతి), ఎం.శ్రీరాములునాయక్(కేవీబీపురం,), సి.నరసింహులు(నాగలాపురం), ఎస్.మహబూబ్ చంద్ (తిరుపతి రూరల్) ఉన్నారు. కాగా, తిరుపతి కలెక్టర్‌లో లాండ్ సెక్షన్ తహసీల్దారుగా పనిచేస్తున్న కె.జనార్దన్‌రాజును శ్రీకాళహస్తి తహసీల్దారుగా నియమించారు. శ్రీకాళహస్తిలో పనిచేస్తున్న ఎస్.ద్వారకనాథరెడ్డి తిరుపతికి బదిలీ అయ్యారు. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితమే తహసీల్దార్లను జిల్లాకు కేటాయించగా ఎమ్మెల్యేలు తమకు అనుకూలమైన వారిని కేటాయించుకున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

పింఛను సొమ్ముతో ఉడాయించిన వలంటీరు!

గుడుపల్లె, ఫిబ్రవరి 3: పింఛను సొమ్ముతో ఓ వలంటీరు ఉడాయించిన సంఘటన గుడుపల్లె మండలంలోని శెట్టిపల్లె పంచాయతీ కప్పలనత్తం గ్రామంలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు..కప్పలనత్తం గ్రామంలో వలంటీరు హరీష్.. 38 మంది పింఛనుదారులకు సంబంధించిన రూ.1,05,000ను జనవరి 31వ తేదీన సచివాలయ కార్యదర్శి దగ్గర తీసుకున్నాడు. ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం నుంచే ఈ సొమ్మును పింఛనుదారులకు పంపిణీ చేయాలి. ఉదయం 10 గంటలు దాటినా సొమ్ము అందక పోవడంతో పింఛనుదారులంతా వలంటీరు ఇంటికి వెళ్లారు. పింఛను ఎందుకు ఇవ్వలేదని వలంటీరును అడిగితే అధికారులు డబ్బులివ్వలేదని, సాయంత్రం ఇచ్చాక అందజేస్తానని చెప్పాడు. ఫిబ్రవరి రెండో తేదీ మధ్యాహ్నం అవుతున్నా పింఛను సొమ్ము అందక పోవడంతో పింఛనుదారులు సచివాలయానికి వెళ్లి సర్పంచ్ రీటా ఎల్లప్పకు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ వెంటనే ఎంపీడీవో తాజ్ మస్రూర్‌కు తెలిపారు. ఎంపీడీవో.. శెట్టిపల్లె సచివాలయానికి రాగా, వలంటీరుపై పింఛనుదారులు ఫిర్యాదు చేశారు. సాయంత్రం లోపు పింఛను సొమ్ము అందజేయాలని సచివాలయ సిబ్బందికి చెప్పి ఎంపీడీవో వెళ్లిపోయారు. అయినా సొమ్ము పంపిణీ జరగక పోవడంతో శనివారం ఉదయం పింఛనుదారులంతా వలంటీరు ఇంటికి వెళ్లగా అతడి జాడ లేదు. సెల్‌ఫోన్ కూడా పనిచేయలేదు. కుటుంబ సభ్యులను అడిగితే వారు తమకు తెలియదన్నారు. దాంతో తమ డబ్బుతో వలంటీరు ఉడాయించాడని నిర్ధారణకు వచ్చి, రోడ్డుపై నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న వలంటీరు కుటుంబీకులు ఆ డబ్బును తీసుకొచ్చి సచివాలయ సిబ్బందికి అందజేశారు. వారు పింఛనుదారులకు పంపిణీ చేశారు. ఈ విషయమై ఎంపీడీవో తాజ్ మస్రూర్‌కు వివరణ కోరగా.. వలంటీరుకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో పెన్షన్ పంపిణీ ఆలస్యం అయ్యిందని తెలిపారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.11 కోట్లు

తిరుమల, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి) : తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.11 కోట్లు లభించింది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శుక్రవారం లెక్కించి శనివారం ఉదయం ప్రకటించింది. ఇక, శుక్రవారం 58,842 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 21,796 మంది తలనీలాలు సమర్పించారు. కాగా కేంద్రమంత్రి ఎల్.మురుగన్, ఎమ్మెల్యే రాంగోపాల్‌రెడ్డి, సినీనటుడు శివారెడ్డి శనివారం శ్రీవారిని దర్శించుకున్నారు.

అన్యమతస్థుల సేవలు అవసరం లేదు

బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి

తిరుమల, ఫిబ్రవరి3(ఆంధ్రజ్యోతి): అన్యమతస్థులను తిరుమలలో శ్రీవారి సేవకు అనుమతించాలంటూ డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఓ భక్తుడు కోరిన క్రమంలో టీటీడీ ఈవో పరిశీలిస్తామని చెప్పడాన్ని ఖండిస్తున్నట్లు బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు.ముస్లిం మతంలో శ్రీవారి భక్తులున్నారని, వారికి శ్రీవారిసేవ చేసుకునే అవకాశం కల్పించాలంటూ తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన హుస్సేన్‌బాషా శుక్రవారం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం ద్వారా కోరిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఈవో బదులిచ్చిన క్రమంలో బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి శనివారం ఓ వీడియో ద్వారా స్పందించారు. ఆ వ్యాఖ్యలను ఈవో వెనక్కి తీసుకోవాలన్నారు.టీటీడీ ఈవో ఇష్టానుసారం ప్రకటనలు చేస్తే ఎలా సరిపోతుందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అన్యమతస్థులను శ్రీవారిసేవకు వినియోగించే వీలులేదని టీటీడీని హెచ్చరిస్తున్నామన్నారు.టీటీడీ జీతం తీసుకుంటూ కనీసం శనివారంరోజున హారతి, ప్రసాదం తీసుకోకుండా చాలా మంది అన్యమతస్థులు పనిచేస్తున్నారని, వారిని విధుల నుంచి తప్పించి ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆధిపత్య కులాలు బీసీలను అణచివేస్తున్నాయి



ఐక్యత చాటుతున్న బీసీ సంఘాల నేతలు

తిరుపతి(తిలక్‌రోడ్), ఫిబ్రవరి 3: స్వతంత్ర భారతంలో సమాజ నిర్మాణానికి ఉపయోగపడిన బీసీ కులాలను ఆధిపత్య కులాలు అణచివేస్తున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం గత ఏడాది డిసెంబరు 7న ఇచ్ఛాపురం నుంచి మరో స్వాతంత్ర్య పోరాట రథయాత్రను ప్రారంభించామన్నారు. 99 నియోజకవర్గాల ప్రజలను చైతన్యం చేస్తూ 100వ నియోజకవర్గమైన తిరుపతిలో భారీ బహిరంగ సభతో ముగింపు చేస్తున్నామన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఐదు అసెంబ్లీ స్థానాలను బీసీలకు ఇవ్వాలన్నారు. లేకపోతే బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని పల్లెనిద్ర, రచ్చబండ కార్యక్రమాలతో వివరిస్తామన్నారు. ఆదివారం ఇందిరా మైదానం వేదికగా ప్రజాసింహగర్జన సభను నిర్వహిస్తున్నామని, ఎంపీలు బీదా మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య హాజరయ్యే ఈ సభకు బీసీలు పెద్దయెత్తున తరలిరావాలని కోరారు. బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నా రామచంద్రయాదవ్ మాట్లాడుతూ బీసీల్లోని వృత్తి కులాలకు తీరని అన్యాయం జరుగుతోందని, 139 కులాలు అభివృద్ధికి నోచుకోక వెనుకబడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో బీసీ సామాజిక వర్గ ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకానమ్మ, అశోక్ సామ్రాట్ యాదవ్, ఆనంద్ యాదవ్, జయరాం యాదవ్, జగన్నాథం, మాసూమ్, రఫీ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఇంటర్ ప్రయోగ పరీక్షలు



ఆర్ఐవో ప్రభాకర్‌రెడ్డి

తిరుపతి(విద్య), ఫిబ్రవరి 3: ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు ఈనెల 5నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయి. నాన్ జంబ్లింగ్ విధానంలో జరిగే ఈ పరీక్షలకు జిల్లాలో జనరల్ విభాగంలో(సీనియర్ ఇంటర్) 22,454మంది, ఒకేషనల్ విభాగంలో(ప్రథమ, ద్వితీయ) 2,353మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆర్ఐవో జీవీ ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. ఉదయం 9-12, మధ్యాహ్నం 2-5గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించే ఈ పరీక్షలకు జనరల్‌లో 120, ఒకేషనల్‌లో 22 కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 5నుంచి 20వ తేదీ వరకు ఒక్కోస్పెల్‌లో ఐదు రోజుల చొప్పున మూడు స్పెల్స్‌లో ఒకేషనల్ పరీక్షలు, ఇదేనెల 11నుంచి 20వ తేదీ వరకు రెండు స్పెల్స్‌లో జనరల్ కోర్సులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

ఐఎన్‌టీయూసీ ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గం

తిరుపతి(తిలక్‌రోడ్), ఫిబ్రవరి 3: ఐఎన్‌టీయూసీ ఉమ్మడి జిల్లా కొత్త కార్యవర్గాన్ని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల అధ్యక్షుడు రత్నకుమార్ ప్రకటించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ యూనియన్‌ను బలోపేతం చేసేందుకు, కొత్త సభ్యత్వ నమోదుకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని తెలిపారు. మురళీధర్ ప్రధాన కార్యదర్శిగా, రంజిత్‌కుమార్ సంయుక్త కార్యదర్శిగా కొనసాగుతారని ప్రకటించారు.

అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

మత్తు పదార్థాల అక్రమ రవాణా అరికట్టాలి : ఎస్పీ

తిరుపతి(నేరవిభాగం), ఫిబ్రవరి 3: ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మరింత అప్రమత్తంగా ఉండాలని, అసాంఘిక శక్తుల పట్ల జాగ్రత్తగా ఉంటూ సారా, మత్తు పదార్థాల అక్రమ రవాణా లేకుండా చూడాలని ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఎస్‌ఈబీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఎస్‌ఈబీ ఏఎస్పీ రాజేంద్రతో కలిసి ఎస్‌ఈబీ అధికారులతో నేర సమీక్ష నిర్వహించారు. పోలీసు అతిథిగృహంలోని సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో సారా తయారీదారులు, రవాణాదారులను గుర్తించాలన్నారు. గంజాయి వినియోగదారులు, విక్రేతలు, సరఫరాదారులు, స్మగ్లర్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలు రానున్నందున మరింత పటిష్టంగా నిఘా చర్యలు ఉండాలన్నారు. సరిహద్దుల్లో అవసరమైన ప్రాంతాల్లో నూతన చెక్‌పోస్టులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తిరుపతి ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, గూడూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, జిల్లాలోని ఎస్‌ఈబీ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.11 కోట్లు

తిరుమల, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.11 కోట్లు లభించింది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శుక్రవారం లెక్కించి శనివారం ఉదయం ప్రకటించింది.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

అదృశ్యమైన యువకుడి మృతి

గూడూరు, ఫిబ్రవరి 3: అదృశ్యమైన యువకుడు మృతి చెంది వుండటాన్ని పోలీసులు గుర్తించారు. రూరల్ పోలీసుల కథనం మేరకు... స్థానిక అంబేడ్కర్ నగర్‌కు చెందిన కృపానంద్(29) ఓ బ్యాంకులో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గత నెల 29వ తేదీన చెన్నూరులోని స్నేహితుల ఇంటికి వెళ్లాడు. అప్పటి నుంచి తన కుమారుడు కనిపించడంలేదని కృపానంద్ తండ్రి ప్రసాద్ గత నెల 31న పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెన్నూరులో కృపానంద్ స్నేహితుడి ఇంటి సమీపంలోని మురుగునీటితో ఉండే కొత్తగుంటకాలువలో దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్ఐ మనోజ్‌కుమార్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించగా కృపానంద్ మృతదేహం లభ్యమైంది. ప్రమాదవశాత్తు కాలువలోపడి మృతి చెందివుంటాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

తడ, ఫిబ్రవరి 3: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. తమిళనాడు ఎలావూరుకు చెందిన మదన్ శనివారం రైల్లో తడకు వచ్చాడు. రైల్వేస్టేషన్ నుంచి జాతీయ రహదారిపైకి వచ్చి డివైడర్ దాటుతుండగా అదుపుతప్పి కింద పడిపోయాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్న లారీ అతనిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మదన్ కాలుకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం చెన్నైకు తరలించారు. పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

అరాచక పాలనను అంతమొందించాలి: టీడీపీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

చిల్లకూరు, ఫిబ్రవరి 3: వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను అంతమొందించాలని టీడీపీ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని ఎగువరాజుపాళెంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్, బస్సు చార్జీలు, పన్నులు, నిత్యావసరాల ధరలు పెంచేయడంతో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ చంద్రబాబునాయుడు మినీమేనిఫెస్టోను రూపొందించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గుండాల లీలావతి, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, నెల్లటూరు చిరంజీవి, సుప్రజ, గుండాల శ్రీనివాసులు, పచ్చా వెంకటేశ్వర్లు నాయుడు, అన్నం మునిశేఖర్‌గౌడ్, కీరవాణి, కీర్తిపాటి కోటేశ్వరరాజు, పిచ్చిరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని వైసీపీ గంజాయి కేంద్రంగా మార్చింది: టీడీపీ



సమావేశంలో టీడీపీ నాయకులు

గూడూరు, ఫిబ్రవరి 3: వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రవాణాకు కేంద్రంగా మార్చి యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తోందని తిరుపతి పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య అన్నారు. శనివారం గూడూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులకు టోకరా వేసే ప్రయత్నం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని యువత ముందుకు వచ్చి గద్దె దించాలని కోరారు. దేశంలో గంజాయి ఎక్కడ పట్టుబడిన దాని మూలాలు మన రాష్ట్రంలోనే బయటపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం జగన్ సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్షను రద్దు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం మంచి పద్ధతికాదన్నారు. కార్యక్రమంలో ఇశ్రాయిల్‌కుమార్, పిశ్లెల శ్రీనివాసులు, అల్లీహుస్సేన్, చక్రవర్తి, సిరాజ్, నరేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రమేష్ బాబు

డక్కిలి, ఫిబ్రవరి 3: మండలంలో దీర్ఘకాలంగా నెలకొన్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరిగిందని తహసీల్దార్ రమేష్ బాబు అన్నారు. డక్కిలి మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ గోను రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజనం పథకం బియ్యాన్ని కమ్మపల్లికి చేర్చకుండా లింగసముద్రం స్టాక్ పాయింట్‌కు తరలించం పట్ల మాధవాయపాళెం సింగిల్ విండో అధ్యక్షుడు నర్రావుల వేణుగోపాల నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. డి.ఉప్పరపల్లిలో ప్రాథమిక పాఠశాలలో ఒకే టీచరు వుండటం వల్ల విద్యాప్రమాణాలు కుంటుబడుతున్నాయని సర్పంచు ఏఎం రత్నం సభ దృష్టికి తీసుకు వచ్చారు. అంతేకాకుండా గ్రామంలో అంగన్‌వాడీ పాఠశాలకు శాశ్వత భవనం లేకపోవడం వల్ల పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నారని, దీనివల్ల ఇబ్బందిగా వుందని చెప్పారు. డక్కిలి వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న ఏపీఎంను ఎలాంటి విచారణ లేకుండానే బదిలీ చేయడం సరికాదని లింగసముద్రం ఎంపీటీసీ కోటి అన్నారు. ఎంపీడీవో లీలా మాధవి మాట్లాడుతూ అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ జహీర్ అహ్మద్, వైస్ ఎంపీపీ గడ్డం చంద్రశేఖర రెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

33 మంది తహసీల్దార్లకు పోస్టింగ్

తిరుపతి(కలెక్టరేట్), ఫిబ్రవరి 3: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇతర జిల్లాల నుంచి తిరుపతి జిల్లాకు కేటాయించిన 31మంది తహసీల్దార్లకు పోస్టింగ్స్ ఇస్తూ శనివారం రాత్రి కలెక్టర్ లక్ష్మీశా ఆదేశాలు జారీ చేశారు. ఇక జిల్లాలో ఉన్న మరో ఇద్దరు తహసీల్దార్లను బదిలీ చేశారు. ఇందులో కె.సాంబశివరావు(వెంకటగిరి), జి.నాంచారయ్య(ఓజిలి), కె.శ్రీనివాసశర్మ(చిట్టమూరు), కె.కల్యాణి(సూళ్లూరుపేట), జి.శ్రీనివాస్(డక్కిలి), బీవీఆర్‌సీహెచ్ ప్రసాద్(దొరవారిసత్రం), డి.నాగరాజారావు(కోట), జి.కరుణకుమార్(గూడూరు), కె.పుల్లారావు(బాలాయపల్లి), ఎస్.వెంకటనరసింహారావు(వాకాడు), కేవీఆర్‌వీ ప్రసాద్(పెళ్లకూరు), ఎం.బాలకిషన్(బీఎన్‌కండ్రిగ), పి.ఉషారాణి(ఆర్‌సీపురం), జి.మారుతి (చంద్రగిరి), బి.వాణిశ్రీ(పాకాల), జి.నాగరాజు(చిన్నగొట్టిగల్లు), కె.నరసింహారావు(కలెక్టర్ కార్యాలయం, తిరుపతి), కె.శ్రీనివాస్ గౌడ్(పుత్తూరు), డి.హుస్సేన్ సాహెబ్(పిచ్చాటూరు), కె.రామాంజనేయులు(సత్యవేడు), పి.శరత్(శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయ ఏవో), ఏ.నాగేశ్వరరావు(తిరుపతి అర్బన్), వి.రాజసింహ(వడమాలపేట), డి.ఉదయ్‌భాస్కర్(ఏర్పేడు), పి.శంకర్‌రావు(నారాయణవనం), ఎంవీఎస్ నారాయణరెడ్డి(రేణిగుంట), వై.ఉదయభారతి(వరదయ్యపాళెం), బి.శ్రీధర్ రావు(స్పెషల్ తహసీల్దారు, దేవాదాయశాఖ, తిరుపతి), ఎం.శ్రీరాములు నాయక్(కేవీబీపురం), సి.నరసింహులు(నాగలాపురం), ఎస్.మహబూబ్ చంద్ (తిరుపతి రూరల్) ఉన్నారు. కాగా, తిరుపతి కలెక్టర్‌లో లాండ్ సెక్షన్ తహసీల్దారుగా పనిచేస్తున్న కె.జనార్దన్‌రాజును శ్రీకాళహస్తి తహసీల్దారుగా నియమించారు. శ్రీకాళహస్తిలో పనిచేస్తున్న ద్వారకనాథరెడ్డి తిరుపతికి బదిలీ అయ్యారు. ఇదిలాఉండగా రెండు రోజుల క్రితమే తహసీల్దార్లను జిల్లాకు కేటాయించగా ఎమ్మెల్యేలు తమకు అనుకూలమైన వారిని కేటాయించుకున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

చిత్తూరులో నేడు కె.సభా శతజయంతి సదస్సు

చిత్తూరు కల్చరల్, ఫిబ్రవరి 3 :ప్రఖ్యాత రచయిత కె.సభా శతజయంతి సదస్సును ఆదివారం చిత్తూరు బైపాస్ రోడ్డులో గల కట్టమంచి బాలకృష్ణారెడ్డి మ్యాంగో భవనంలో కేంద్ర సాహిత్య అకాడమీ సహకారంతో నిర్వహించ నున్నట్లు చిత్తూరు జిల్లా రచయితల సంఘం ఓ ప్రకటనలో తెలిపింది. రచయిత్రి కె.రామలక్ష్మి అధ్యక్షతన జరిగే ప్రారంభ సమావేశంలో సి.మృణాళిని స్వాగతోపన్యాసం చేస్తారు. కె. బాలకృష్ణారెడ్డి గౌరవ అతిథిగా పాల్గొనే ఈ సమావేశంలో రచయిత మధురాంతకం నరేంద్ర కీలకోపన్యాసం చేస్తారు. అనంతరం ఎస్వీయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కిరణ్ క్రాంత్ చౌదరి అధ్యక్షతన జరిగే మొదటి సమావేశంలో కె.సభా కథా సాహిత్యంపై డి.రాజేశ్వరమ్మ,జీవితం-సాహిత్యంపై పాయసం సుబ్రమణ్యం, బాల సాహిత్యంపై పత్తిపాక మోహన్ పత్ర సమర్పణ చేస్తారు. మధ్యాహ్నం కాసిమ్ అలీ ఖాన్ అధ్యక్షతన జరిగే రెండవ సమావేశంలో కె.సభా నవలలపై జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, కవిత్వ రచనలపై పలమనేరు బాలాజి, నాటికలపై ఎంఆర్ అరుణకుమారి పత్ర సమర్పణ చేస్తారు. సాయంత్రం జరిగే ముగింపు సమావేశానికి డి.అశోక్‌కుమార్ గౌరవ అతిథి కాగా వసపల హరికృష్ణారెడ్డి అధ్యక్షత వహిస్తారు. కె.వేణుగోపాల్ సమాపన ప్రసంగం వుంటుంది.కవులు, రచయితలు, కళాకారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

తిరుమలలో స్వామీజీల సందడి

ధార్మిక సదస్సుకు హాజరైన పలువురు మఠాధి, పీఠాధిపతులు



సదస్సులో ప్రసంగిస్తున్న టీటీడీ ఛైర్మన్ కరుణాకర రెడ్డి

తిరుమల, ఫిబ్రవరి3(ఆంధ్రజ్యోతి): తిరుమల ఆస్థానమండపంలో శనివారం ఉదయం శ్రీవేంకటేశ్వర సనాతన ధార్మిక సదస్సు ఘనంగా ప్రారంభమైంది.మూడురోజుల పాటు జరుగనున్న ఈ సదస్సులో పలువురు మఠాధి, పీఠాధిపతులు ధర్మప్రచారం, పరిరక్షణ అంశాలపై అనుగ్రహభాషణంతో పాటు చర్చించనున్నారు. శనివారం 25మంది మఠాధి, పీఠాధిపతులు, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు అనుగ్రహభాషణం చేశారు.తిరుమల పెద్ద, చిన్నజీయర్ స్వాములు, వ్యాసరాజమఠానికి చెందిన భారతి శక్తిపీఠం మాతృశ్రీ రమ్యానంద, విజయవాడకు చెందిన అష్టాక్షరి సంపత్‌కుమార రామానుజ జీయర్‌స్వామి, భీమవరానికి చెందిన భాష్యకార సిద్ధాంత పీఠం రామచంద్ర రామానుజ జీయర్, శ్రీనివాసమంగాపురానికి చెందిన లలిత పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి, ఏర్పేడు వ్యాసాశ్రమానికి చెందిన పరిపూర్ణానందగిరి స్వామి, కర్ణాటకలోని కుక్కే సుబ్రహ్మణ్య మఠాధిపతి విద్యాప్రసన్న తీర్థస్వామి, కడప బ్రహ్మంగారి మఠాధిపతి విరజానంద స్వామి, గుంటూరుకు చెందిన విశ్వయోగి విశ్వం, తుని తపోవనానికి చెందిన సచ్చిదానంద సరస్వతి, నెల్లూరుకు చెందిన సత్యానంద ఆశ్రమ హరితీర్థ స్వామి, విజయవాడలోని జ్ఞాన సరస్వతి పీఠానికి చెందిన ప్రకాశానంద సరస్వతి స్వామి, తేనెపల్లికి చెందిన చైతన్య తపోవనం మాతా శివనంద సరస్వతి, మాతా సుశ్రుశానంద, ప్రొద్దుటూరుకు చెందిన శివ దర్శనం మాత, ఉత్తరకాశీకి చెందిన స్థిత ప్రజ్ఞానంద సరస్వతి, విజయవాడకు చెందిన చిదానంద ఆశ్రమం సత్యానంద భారతి, గుంటూరుకు చెందిన శైవక్షేత్రం శివస్వామి, హైదరాబాద్‌కు చెందిన దేవనాథ రామానుజ జీయర్‌స్వామి, విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి శనివారం సదస్సులో పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు. మఠాధి, పీఠాధిపతుల సలహాలు, సూచనలతో సనాతన హిందూ ధర్మప్రచారాన్ని మరింత గొప్పగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ధార్మిక సదస్సు నిర్వహిస్తున్నట్టు టీటీడీ ఛైర్మన్ కరుణాకరరెడ్డి తెలిపారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ తాను గతంలో ఛైర్మన్‌గా ఉన్నప్పుడు రెండుసార్లు ధార్మిక సదస్సును నిర్వహించి స్వామిజీల సలహాలతో దళితగోవిందం, మత్స్య గోవిందం, గిరిజన గోవిందం వంటి కార్యక్రమాల ద్వారా భగవంతుడిని భక్తుల చెంతకు తీసుకెళ్లామన్నారు. సనాతన హిందూ ధర్మప్రచారాన్ని చిత్తశుద్ధితో ప్రజలకు చేరువ చేస్తున్న టీటీడీపై అవాస్తవ విమర్శల దాడి జరుగుతోందన్నారు.తమవైపు నుంచి ఏవైనా పొరబాట్లుంటే సవరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.సదస్సులో పాల్గొని విలువైన పలు సూచనలు, సలహాలు ఇచ్చిన పీఠాధి, మఠాధిపతులు, స్వామిజీలకు టీటీడీ ఈవో ధర్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమ ప్రారంభంలో టీటీడీ ధార్మిక కార్యక్రమాలపై ఎస్వీబీసీ రూపొందించిన విడియోను ప్రదర్శించారు.

ఓట్ల కోసమే డీఎస్సీ డ్రామా

తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ వినూత్న నిరసన



చెవిలో కాలీఫ్లవర్స్‌తో నిరసన తెలుపుతున్న నేతలు

తిరుపతి (రవాణా), ఫిబ్రవరి 2: ఓట్ల కోసమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి డీఎస్సీ నోటిఫికేషన్ డ్రామా ఆడుతున్నాడని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు,అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు విమర్శించారు. శనివారం తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాలీఫ్లవర్ చెవిలో పెట్టుకుని, నుదుటిపై నామాలు దిద్దుకుని వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులను మభ్యపెట్టేందుకే సీఎం డీఎస్సీ విడుదల చేశారన్నారు. నెల రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ పెట్టుకుని ఇప్పుడు డీఎస్సీ ప్రకటించడంలో ఆంతర్యమేమిటో అర్థం చేసుకోవాలన్నారు. ఏటా 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్రంలో 58వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీని ప్రకటిస్తానని చెప్పి ఐదేళ్ల మోసం ఉత్తుత్తి ప్రకటనలతో మోసం చేశారని తెలిపారు. ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని, కొందరు గంజాయి, డ్రగ్స్, మద్యానికి బానిసలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు కృష్ణయాదవ్, హేమంత్ రాయల్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో మూడు డీఎస్సీల ద్వారా వేలాది టీచరు పోస్టులను భర్తీ చేశారని అన్నారు. మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పిన జగన్ ప్రతి మాటను తప్పుతూ యువత, నిరుద్యోగుల భవిష్యత్తును నిర్వీర్యం చేశాడన్నారు. అనంతరం మెగా డీఎస్సీ నోటిఫికేషన్, క్యాబినెట్ నిర్ణయ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆర్‌పీ శ్రీనివాసులు, పెరుమాల్ మధుబాబు, తోట వాసు, కరణం సందీప్, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, రఫీ, శ్రీరామ్ బాబి, గోపి, దిలీప్ రాయల్, లోకేష్ రాయల్, జేడీ ప్రసాద్, గాలి పవన్, తిరుమల, యువత అధ్యక్షుడు రాఘవ, సంతోష్, నవీన్, జయకృష్ణ, వంశీ, నాగరాజు, మునిరాజా, రాజేష్, ప్రసాద్, లీలా, హరి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



సీనియర్ సివిల్ జడ్జి రాఘువేంద్ర

పుత్తూరు అర్బన్, ఫిబ్రవరి 3: లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా కేసుల్లో రాజీ కుదుర్చుకోవడంతో పాటు సమయం, ధనం రెండు ఆదా చేసుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర అన్నారు. శనివారం ఆయన కోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్చి 9వ తేదీన మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందులో సివిల్ కేసులతో పాటు రాజీకి వీలయ్యే క్రిమినల్ కేసులను కూడా పరిష్కరించుకోవచ్చని వివరించారు. ప్రీలిటిగేషన్ కేసులు సైతం లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకోవచ్చని చెప్పారు. లోక్ అదాలత్‌లో రాజీ అయ్యే కేసులే అంతిమమని, దీనిపై ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీలు చేసుకునే అవకాశం లేదన్నారు. కక్షిదారులు, న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రా.. కదలిరా.. సభను విజయవంతం చేయండి



చెంగలరాయలు మృతదేహానికి నివాళులర్పిస్తున్న భానుప్రకాష్

వడమాలపేట, ఫిబ్రవరి 3: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో గంగాధరనెల్లూరులో నిర్వహించే 6వ తేదీ మంగళవారం నిర్వహించే రా.. కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయాలని నగరి ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ కోరారు. మండలంలోని ఎస్‌బీఆర్ పురంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ వడమాలపేట మండలం నుంచి బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్‌బీఆర్ పురం అరుంధతివాడలో మృతి చెందిన చెంగలరాయలు మృతదేహానికి నివాళులర్పించారు.

పుత్తూరు వార్తలు

వైభవంగా శ్రీవారి గ్రామోత్సవం

వడమాలపేట, ఫిబ్రవరి 3: అప్పలాయగుంటలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారి గ్రామోత్సవం, ఊంజల సేవ వైభవంగా నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు చేపట్టారు. సాయంత్రం ఉభయ నాంచారులతో స్వామివారిని సర్వాభరణాలు, పూలమాలలతో ఊయలలో అలంకరించి వేదమంత్రాలు, భక్తుల గోవిందనామ స్మరణల నడుమ శ్రీవారి ఊంజలసేవ నిర్వహించారు. అనంతరం సర్వాలంకార భూషితుడైన పద్మావతీ అండాల్ సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామిని మేళతాలలు, మంగళ వాయిద్యాల నడుమ మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు నారికేల, కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయానికి చేరుకున్న స్వామివారికి మంగళహారుతలిచ్చారు.

నగదు స్వాధీనం

వడమాలపేట, ఫిబ్రవరి 3: మండలంలోని ఎస్‌వీపురం టోల్‌గేట్ వద్ద రూ.18,82,000 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. శనివారం చెన్నై నుంచి తిరుపతికి వస్తున్న కారును తనిఖీ చేయగా నగదును గుర్తించామని చెప్పారు. ఎలాంటి రశీదులు లేకపోవడంతో నగదును ఆదాయపు పన్నుశాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు జయహో బీసీ మహాసభ

వడమాలపేట, ఫిబ్రవరి 3: వడమాలపేటలో ఆదివారం ఉదయం జయహో బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు జానా వెంకటయ్య తెలిపారు. నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

భానుప్రకాష్‌ను గెలిపించండి: మాజీ ఎమ్మెల్యే షాజహాన్



మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

పుత్తూరు అర్బన్, ఫిబ్రవరి 3: టీడీపీకి మద్దతుగా నిలవడంతో పాటు నగరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గాలి భానుప్రకాష్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకునేందుకు ముస్లిం మైనార్టీలు కష్టపడి పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. శనివారం పుత్తూరు పట్టణంలోని జీజేఎన్ కార్యాలయం వద్ద టీడీపీ ముస్లిం మైనార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల్లో పేదరికం నిర్మూలనకు, ఆర్థిక, సామాజికాభివృద్ధికి ఇతోధికంగా సాయం చేసింది చంద్రబాబునాయుడు సారథ్యంలోని టీడీపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. వైసీపీ ముస్లింలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం తప్ప వారి సంక్షేమానికి చేసిందేమీ లేదన్నారు. వైసీపీ తొలి నుంచి మైనార్టీల్లోని భయాలను ఆసరాగా చేసుకుని కుటిల రాజకీయాలను చేసిందని దుయ్యబట్టారు. ఈ దఫా రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనని మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అలాగే ఈనెల 6వ తేదీన జీడీ నెల్లూరులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హాజరుకానున్న రా కదలిరా సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు, ముస్లిం నాయకులు నబీ మస్తాన్, ఖాజాపీర్, మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి



కథల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయితలు, ఉపాధ్యాయులు

నారాయణవనం, ఫిబ్రవరి 3: పిల్లలు పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవాలని ప్రముఖ రచయిత ఆర్‌సీ కృష్ణస్వామి రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో నాన్నారం బాలల కథలు పుస్తకావిష్కరణ జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు సులోచన మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు పుస్తక పఠనం ఎంతో అవసరమన్నారు. రచయిత కృష్ణస్వామి మాట్లాడుతూ ఇక్కడ తమిళ, తెలుగు పజలు మిళితమై ఉండడంతో నారాయణవనంను నాన్నారం అనే పలికేవారని తెలిపారు. అందుకే వ్యవహారిక భాషలో పిల్లలకు అర్థమంతవయ్యే విధంగా కథలు రాశానని ఆయన చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో తెలుగు ప్రాచీన కేంద్రం సంచాలకులు మాడభూషి సంపత్‌కుమార్, పల్లిపట్టు నాగరాజు, రచయితలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్పీని సత్కరించిన జడ్పీటీసీ



నారాయణవనం, ఫిబ్రవరి 3: ఒంగోలుకు బదిలీ అయినా ఎస్పీ పరమేశ్వర రెడ్డిని, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్ శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా సుమన్‌కుమార్ మాట్లాడుతూ ఎస్పీ పరమేశ్వర రెడ్డి క్రమశిక్షణకు మారుపేరని, శాంతి భద్రతల పరిరక్షణకు ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

కుంభాభిషేకానికి సిద్ధం చేయండి



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3: హరహర తీర్థంలోని పురాతన శివాలయాన్ని కుంభాభిషేకానికి సిద్ధం చేయాలని ముక్కంటి ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు ఆదేశించారు. శ్రీకాళహస్తి పట్టణ శివారు హరహర తీర్థంలోని పురాతన శివాలయ పునర్నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. మహాశివరాత్రి ఉత్సవాలలోగా పనులు పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, స్థపతి కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం టీడీపీని గెలిపించండి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ, ఫిబ్రవరి 3: అభివృద్ధి కోసం టీడీపీని గెలిపించాలని ఆ పార్టీ నియోజక వర్గ నాయీ బ్రాహ్మణ అధ్యక్షుడు వేడాం వెంకటాచలం తెలిపారు. మండలంలోని కాంపాళెం గ్రామంలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమం శనివారం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు మునిరాజ, గ్రామ కమిటీ అధ్యక్షుడు శేషయ్య, బూత్ కమిటీ కన్వీనర్ రవి, నాయకులు రాజీవ్, రాజయ్య, నరేష్ పాల్గొన్నారు.

ఆదిమూలాన్ని కలిసిన టీడీపీ నేత రవి



నాగలాపురం, ఫిబ్రవరి 3: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలాన్ని శనివారం ఆయన స్వగృహంలో టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ రవి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవిని ఎమ్మెల్యే ఆదిమూలం, ఆయన కుమారుడు, నారాయణవనం జడ్పీటీసీ కోనేటి సమన్ కుమార్‌లు శాలువతో సన్మానించారు. అనంతరం రవి మాట్లాడుతూ టీడీపీలోకి ఎమ్మెల్యే రావడం ఎంతో శుభపరిణామమన్నారు.

కేంద్ర నిధులతో వైసీపీ ప్రచారం : బీజేపీ

వరదయ్యపాళెం, ఫిబ్రవరి 3: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు ఇస్తే వైసీపీ ప్రభుత్వం తమవిగా ప్రచారం చేసుకుంటోందని బీజేపీ తిరుపతి పార్లమెంటు కన్వీనర్ భానుప్రకాష్‌రెడ్డి విమర్శించారు. వరదయ్యపాళెంలో శనివారం బీజేపీ అసెంబ్లీ ఎన్నికల సమావేశం ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడుముని కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అసెంబ్లీ కన్వీనర్ మునిసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గంలో పల్లెకు పోదాం కార్యక్రమం 9, 10, 11వ తేదీలలో నిర్వహించనున్నామన్నారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, నాయకులు సామంచి శ్రీనివాస్, పార్థసారథి పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలకు ఆర్థిక చేయూతనివ్వండి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3: సీపీఎం చేపట్టబోయే భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు ప్రజలు ఆర్థిక చేయూతనివ్వాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. సీపీఎం ఆర్థిక విరాళాల సేకరణ కార్యక్రమం శనివారం పట్టణంలో ప్రారంభించారు ఇంటింటికీ, వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి విరాళాలు సేకరించారు.

రేపు ఏడు గంగమ్మల ఆలయంలో పంచనామా

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3: ఈ నెల 5వ తేదీన ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న ఏడు గంగమ్మల ఆలయంలో అమ్మవారి మూలమూర్తికి పంచనమా జరగనుంది. ఈ మేరకు శనివారం ముక్కంటి ఆలయ అధికారులు ప్రకటనలో తెలిపారు. ఆలయ జీర్ణధరణ పనుల్లో భాగంగా అమ్మవారి మూల మూర్తిని ఆగమ శాస్త్ర నియమం ప్రకారం ఉదయం 11గంటలకు తొలగించ నున్నట్లు వెల్లడించారు. ఈ సమయంలో అధికారుల బృందం పంచనామా నిర్వహిస్తారని వివరించారు.

ముక్కంటి ఆలయంలో రహస్య విచారణ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భద్రత వైఫల్యంపై నిఘా అధికారులు రహస్యంగా విచారణ చేసినట్లు సమాచారం. బాలుడు అర్ధరాత్రి ఆలయ ప్రకారం దాటడంపై ఎస్పీ పరమేశ్వరరెడ్డి స్థానిక పోలీసు అధికారులను ఆరా తీశారు. ఆ తర్వాత మతపరమైన అంశాలపై విచారించే ఇంటెలిజెన్స్ రహస్య బృందం తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి చేరుకుంది. భద్రత లోపాలపై అధ్యయనం చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు సమాచారం.

వైసీపీ నాయకులతో బొజ్జల రిషితా రెడ్డి చర్చలు

శ్రీకాళహస్తి, జనవరి 3: వైసీపీ మాజీ మండల కన్వీనర్ బత్తై హేమభూషణ్ రెడ్డి కుటుంబ సభ్యులతో శనివారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషితారెడ్డి చర్చలు జరిపారు. శ్రీకాళహస్తి మండలం ఎగువ వీధి గ్రామంలో ఆమె ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో బొజ్జల రిషితారెడ్డి ఆయన ఇంటికి వెళ్లి ఆతిథ్యం స్వీకరించారు. అలాగే టీడీపీలోకి రావాలని ఆహ్వానించారు. దీనిపై వారు ఎలాంటి నిర్ణయం వెల్లడించలేదు. గతంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఆయన ప్రస్తుతం వైసీపీలో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు.

12 మద్యం సీసాల స్వాధీనం

తొట్టంబేడు, ఫిబ్రవరి 3: మండలంలోని శివనాథపురం గ్రామంలో అక్రమంగా ఇంటి వద్ద మద్యం అమ్ముతున్న నారాయణ (45)ను పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రాఘవేంద్ర కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

చేతి వృత్తుల ఆదరణకు పీఎం విశ్వకర్మ

సత్యవేడు, ఫిబ్రవరి 3: చేతి వృత్తుల కుటుంబాలకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకే కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అమలు చేస్తోందని శ్రీ టెక్నాలజీ సంస్థ ప్రతినిధి హేమ చెప్పారు. సత్యవేడు దాస్ డిగ్రీ కళాశాలలో పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద చేపట్టిన టైలరిం గ్‌పై శిక్షణను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఐదు బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఏడు రోజులు పాటు జరిగే శిక్షణకు హాజరయ్యే లబ్ధిదారులకు ఒక్కొక్కరికి పీఎం విశ్వకర్మ యోజన పథకంలో రూ.3500 వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న నెల రోజుల్లోపు రూ.15 వేల విలువైన కిట్లు అందిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి విశ్వకర్మ యోజన సర్టిఫికెట్లను పంపిణీ చేస్తామని తెలియజేశారు.

టీడీపీతోనే బంగారు భవిష్యత్తు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3: టీడీపీతోనే బిడ్డలకు మంచి భవిష్యత్తు సాధ్యమని ఆ పార్టీ నాయకురాలు రిషితారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలంలోని తొండమానుపురం, ఎగువవీధి, దిగువవీధి గ్రామాల్లో శనివారం ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జంగాలపల్లి తులసిరామిరెడ్డి, దందోలు భక్తవత్సలరెడ్డి, మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జి బత్తిరెడ్డి, యూనిట్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, చెంచయ్యనాయుడు, ఈశ్వర్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, పాపిరెడ్డి, పార్థసారథిరెడ్డి, సాయి, సాయిప్రసాద్, చంద్రయ్య, నాగయ్య, రామచంద్రారెడ్డి, చలపతి, సుబ్రహ్మణ్యం, బాలాజీ నాయుడు, మాధవయ్య, బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

ఏర్పేడు, ఫిబ్రవరి 3: మండలంలోని పాతవీరాపురం గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక శుక్రవారం ఉదయం శ్రీకాళహస్తిలోని కళాశాలకు వెళ్లింది. తిరిగి సాయంత్రం ఇంటికి రాలేదు. దీంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ జిలాని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సులభ రీతిలో బోధించాలి

తొట్టంబేడు, ఫిబ్రవరి 3: సులభ రీతిలో బోధిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని విశాఖలోని గీతం యూనివర్శిటీ రిసోర్స్‌పర్సన్ డాక్టర్ షణ్ముకశ్రీనివాస్ తెలియజేశారు. శ్రీకాళహస్తిలోని శ్రీస్వామి విద్యాప్రకాశనంద పురుషుల డిగ్రీ కళాశాలలో శనివారం అన్‌లాక్ ఎక్సలెన్స్ రీసెర్చ్ పేపర్ రైటింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు. బోధనపై అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, వైస్ ప్రిన్సిపల్ మురళి, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలి

వరదయ్యపాళెం, ఫిబ్రవరి 3: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఎంఈవో2 గున్నయ్య అన్నారు. మండలంలోని గోవర్ధనపురం ఉన్నత పాఠశాలలో మొండలిజ్ సంస్థ సహకారంతో మ్యాజిక్ బస్ ఆరనైజింగ్ సంస్థ ద్వారా మండలంలోని 6, 7, 8వ తరగతి విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన విజేతలకు బహుమతులు, యూనిఫాం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్ క్లస్టర్ మేనేజరు పాలకొండ ఆనంద్, కో-ఆర్డినేటర్ సుమంత్, కోచ్ మురళీకృష్ణ, సందీప్, పద్మ, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, లోకేష్, పీడీ ముద్దుకృష్ణ పాల్గొన్నారు.

తహసీల్దార్, ఎంపీడీవో బదిలీ

బుచ్చినాయుడుకండ్రిగ, ఫిబ్రవరి 3: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండల తహసీల్దార్ భార్గవి, ఎంపీడీవో సాయి లహరి బదిలీ అయ్యారు. తహసీల్దార్ కర్నూలు జిల్లాకు, నెల్లూరు జిల్లాకు ఎంపీడీవో బదిలీ అయ్యారు.

ప్రథమ చికిత్సతో ప్రాణ నష్టం నియంత్రణ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3: సకాలంలో ప్రథమ చికిత్స అందించడం ద్వారా ప్రాణ నష్టాన్ని నియంత్రించవచ్చని యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సంస్థ అధ్యక్షులు హేమ కుమార్ తెలిపారు. శ్రీకాళహస్తి మండలం చుక్కలనిడిగల్లు ఎస్టీ కాలనీలో శనివారం వివిధ ప్రమాదాలు సంభవించిన సమయంలో అందించాల్సిన ప్రథమ చికిత్స మెళకువలపై అవగాహన కల్పిం చారు. ప్రజలకు దుప్పట్లు, పాదరక్షలు పంపిణీ చేశారు. సభ్యులు సాయికిరణ్, శ్రీనివాసులు, చంద్ర, సురేష్, ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

వరదయ్యపాళెం, ఫిబ్రవరి 3: మండలంలోని అరుంధతివాడకు చెందిన తాపీ మేస్త్రీ లోకయ్య అల్లుడు దొరబాబు కుటుంబానికి శనివారం తిరుపతి ఎంపీ గురుమూర్తి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.2.75లక్షలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్‌బాబు, వైసీపీ సత్యవేడు సమన్వయకర్త దయాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల చోరీ ముఠా అరెస్టు

- ముగ్గురు దొంగల అరెస్ట్
- 41 మోటర్ సైకిళ్ల స్వాధీనం



స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ

రేణిగుంట, ఫిబ్రవరి3: దిచక్ర వాహనాల చోరీ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 41 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసు కున్నారు. రికవరీ చేసుకున్న వాహనాలతో పాటు నిందితులను శనివారం మీడియాకు చూపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. రైల్వే కోడూరు ప్రాంతానికి చెందిన కలిశెట్టి సుబ్ర మణ్యం, జి.సుబ్ర మణ్యం, తమిళనాడు అంబ త్తూరు ప్రాంతానికి చెందిన సయ్యద్ అబ్దుల్ కరీమ్ పాతనేరస్తులు. వీరు ముగ్గురూ రేణి గుంట, తిరుపతి రైల్వే స్టేషన్ల వద్ద పార్కింగ్ చేసివున్న ద్విచక్ర వాహనాలు, అలిపిరి స్కూటర్ పార్కింగ్, కోడూరులోని పార్కింగ్ ప్రాంతాలలో వున్న ద్విచక్ర వాహనాలను చోరీలు చేసి విక్ర యించి సొమ్ము చేసుకొనేవారు. ఇటీవల ద్విచక్ర వాహనాల చోరీలపై పోలీసులు నిఘా పెంచారు. ఈ క్రమంలో డీఎస్పీ భవ్యకిషోర్ రేణిగుంట ప్రధాన రహదారుల్లో శుక్ర వారం తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నిందితులు ముగ్గురి వాహ నాలను తనిఖీ చేశారు. వారి వాహ నాలకు ఎలాంటి రికార్డులు లేకపోవ డంతో అదుపులోకి తీసుకు న్నారు. విచారణ చేయగా రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 13, తిరుపతిఈస్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 11, అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 12, కోడూరు పోలీసు స్టేషన్ పరిధిలో 5 మోటర్ సైకిళ్లను చోరీ చేసినట్లు తేలింది. చోరీచేసిన వాహనాల విలువ రూ20.15 లక్షలు ఉంటుంది. నిందితులపై చోరీలతో పాటు పీడీ యాక్టును నమోదు చేసి కోర్టుకు తరలించారు. అనంతరం మోటర్ సైకిళ్ల దొంగలను అదుపులోకి తీసుకున్న పోలీసులకు ప్రశంసాపత్రాలను అందించారు. అదనపు ఎస్పీ విమలకుమారి, డీఎస్పీ భవ్యకిషోర్, సీఐలు సుబ్బారెడ్డి, సుబ్బరాయుడుల తో పాటు సోమశేఖర్, బరోష, సూర్యనారాయణ, మణి, గౌరీనాయుడు, జిలానిపీరా, శీను, మునిక్రిష్ణ, యూసఫ్ బాష, రాజశేఖర్ తదితరులను ఎస్పీ అభినందించారు.

సిములేషన్ సాఫ్ట్‌వేర్‌తో ఉత్తమ ఫలితాలు



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో శేఖర్

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3: ఉపాధ్యాయులు బోధనలో సిములేషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని డీఈవో డాక్టర్ శేఖర్ అన్నారు. శ్రీకాళహస్తిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సబ్ డివిజన్ స్థాయిలో ఫిజిక్స్ ఉపాధ్యాయులకు నిర్వహించిన సిములేషన్ సాఫ్ట్‌వేర్ వినియోగంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ విద్యకు ప్రాధాన్యత పెరుగుతోందన్నారు. గణితం, ఫిజిక్స్, బయాలజీ ఉపాధ్యాయులు దీనిపై అవగాహన పెంచుకుని బోధన అందించాలన్నారు. ఏఎంవో మధు, ఎంఈవో బాలయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఆర్పీలు దేవేంద్ర, రవికుమార్, మోహన్ కుమార్, సురేంద్ర, కేఎం కృష్ణ, స్వప్న, రామ్, బత్తయ్య, సీఆర్ఎంటీలు మునిమోహన్, శాంతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిని రాజధానిగా ప్రకటించండి : చింతామోహన్

రేణిగుంట,ఫిబ్రవరి3: రాష్ట్రానికి తిరుపతిని రాజధానిగా ప్రకటించాలని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ డిమాండ్ చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శనివారం సాయంత్రం రేణిగుంట బస్టాండుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మొదట కర్నూలు, హైదరా బాదు, ఇప్పుడు ఏదో తెలియడం లేదన్నారు. కేంద్ర విద్యాసంస్థలతో పాటు వందకు పైగా కళాశాలలు, కండలేరు ప్రాజెక్టు ద్వారా తాగునీటి సౌకర్యం, విమానాశ్రయం, నాలుగువైపులా రైలు మార్గాల జంక్షన్ ఉందన్నారు. ఏర్పేడు -వెంకటగిరి మార్గంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ఇన్ని సౌకర్యాలున్న తిరుపతిని రాజధానిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రేణిగుంట మండల అధ్యక్షుడు వీఆర్ రావణన్ పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం..ఒకరి అరెస్టు

ఏర్పేడు, ఫిబ్రవరి 3: ఏర్పేడు మండలం గుండ్లకండ్రిగ గ్రామానికి చెందిన మునస్వామి కిరాణకొట్టులో మద్యం విక్రయిస్తూ పోలీసులకు శనివారం పట్టుబడ్డాడు. అతడి నుంచి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ జిలానీ అతడిపై కేసు నమోదు చేశారు.

తహసీల్దార్‌కు సన్మానం

నాగలాపురం, ఫిబ్రవరి 3: రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం తహసీల్దార్‌లను బదిలీ చేసింది. ఈ క్రమంలో బదిలీపై వెళ్తున్న పిచ్చాటూరు తహసీల్దార్ మధుసూదన్‌రావుని ఎంపీడీవో శ్రీనివాసులు, పిచ్చాటూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉమాశంకర్, మీసేవా నిర్వాహకులు విజయ్ శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

టీడీపీ బీసీ సెల్ నాయకురాలికి నివాళి

తొట్టంబేడు, ఫిబ్రవరి 3: మండలంలోని చోడవరం గ్రామానికి చెందిన టీడీపీ బీసీ సెల్ నాయకురాలు కాశి అలివేలమ్మ శనివారం మృతిచెందారు. టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ఆమెకు నివాళులర్పించారు. ఆమె కుమారుడు, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు తాతయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గాలిమురళి నాయుడు, భాస్కర్ నాయుడు, నాయకులు చంద్రారెడ్డి, సురేంద్రాయాదవ్ మునిరాజ, వెంకటయ్య పాల్గొన్నారు.

బీజేపీతోనే నీతివంతమైన పాలన



సమావేశంలో మాట్లాడుతున్న కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3: బీజేపీతోనే నీతివంతమైన పాలన సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అన్నారు. శ్రీకాళహస్తిలోని ప్రైవేటు కల్యాణ మండపంలో శనివారం బీజేపీ నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్ల నుంచి వైసీపీ పాలన భూ దందాలు, దౌర్జన్యాలతో సాగిందన్నారు. రాష్ట్ర ప్రజలను మరో సారి ఓటు అడిగే అర్హత వైసీపీ కల్పోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపిం చేందుకు నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు భానుప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి మధు సుబ్రహ్మణ్యం, తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్య అవసరం

బుచ్చినాయుడుకండ్రిగ, ఫిబ్రవరి 3: మారుతున్న కాలంలో విద్యార్థులకు సాంకేతిక విద్య చాలా అవసరమని, అందుకే విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశామని జిల్లా సమగ్ర శిక్ష సీఎంవో సురేష్ తెలిపారు. మండలంలోని పల్లమాల, బీఎన్‌కండ్రిగ ఉన్నత పాఠశాలలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ట్యాబ్‌ల వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంఈవోలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం, హెచ్‌ఎంలు రమణయ్య, గాయత్రి పాల్గొన్నారు.

వృద్ధులకు చట్టాలపై అవగాహన

తొట్టంబేడు, ఫిబ్రవరి 3: వృద్ధులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి కృష్ణప్రియ అన్నారు. మండలంలోని శివనాథ పురం గ్రామంలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయ సలహాలకు 15100నెం ను సంప్రదించాలన్నారు.

ఆటోలు రహదారిపై ఆపరాదు

బుచ్చినాయుడుకండ్రిగ, ఫిబ్రవరి 3: మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఆటోలను ఎక్కడబడితే అక్కడ ఆపితే చర్యలు తీసుకుంటామని కానిస్టేబుళ్లు సురేష్, శరత్‌బాబు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆటోలను రోడ్డుపై పెట్టడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించారు.

చర్యలు తీసుకోండి

వరదయ్యపాళెం, ఫిబ్రవరి 3: ఇందిరానగర్ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. వరదయ్యపాళెంలో గ్రీవెన్స్‌డే నిర్వహించారు. 30అర్జీలు వచ్చాయి. అన్నీ ఇందిరానగర్ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై కావడం గమనార్హం.

ఉమ్మడి ప్రభుత్వంతోనే ఉత్తమ భవితవ్యం : జనసేన

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3: వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థులను ఆశీర్వదించాలని జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కోట వినుత కోరారు. శ్రీకాళహస్తి మండలంలోని రామనుజపల్లె పంచాయతీలో శనివారం ఉమ్మడి మ్యానిఫెస్టోపై జనసేన నాయకులు ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ.. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం ఎంతో అవసరం అన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అవినీతి, అక్రమాలకు ముగింపు పలకాలని ప్రజలకు వివరించారు. ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చంద్రబాబు, రాఘవయ్య గణేష్, శివకుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు వైసీపీలో పదవుల చిచ్చు

సత్యవేడు, ఫిబ్రవరి 3: సత్యవేడు మండలం వైసీపీలో పదవుల చిచ్చు పార్టీనాయకుల మధ్య అగ్గిరాజేస్తుంది. తాజాగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఎంపీపీ బంధువులైన పెద్దిరెడ్డి వంశీకృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డిలకు పార్టీ పదవులు కేటాయించడంపై సొంత పార్టీలోనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. పార్టీలో పదవులను ఎంపీపీ, జడ్పీటీసీ బంధువులకేనా అంటూ సత్యవేడు సర్పంచ్ మంజుల భర్త రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సత్యవేడు ఎంపీపీ, జడ్పీటీసీ ఇంట్లోనే వైసీపీకి సంబంధించిన 10 పదవులు ఉన్నాయని గుర్తుచేశారు. తనకు ముందే కేటాయిం చిన వైసీపీ యువజన అధ్యక్షుడి పదవిని ఒక్కమాట కూడా చెప్పకుండా మార్చడం ఏమిటని ప్రశ్నించారు.

చంద్రబాబుతోనే బీసీల అభివృద్ధి: టీడీపీ




జయహో బీసీ సభలో బొజ్జల సుధీర్‌రెడ్డి, పనబాక లక్ష్మి తదితర నాయకులు, హాజరైన జనం

ఏర్పేడు, ఫిబ్రవరి 3:టీడీపీ బీసీలకు పుట్టినిల్లులాంటిదని వారి అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. ఏర్పేడులో శనివారం జయహో బీసీ సభ నిర్వహించారు. తొలుత వైసీపీ అరాచకాలకు బలైన టీడీపీ కుటుంబసభ్యులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్‌రెడ్డి మాటా ్లడుతూ చేతి వృత్తులను నమ్ముకుని జీవిస్తున్న బీసీలను వైసీపీ అణచివేసిందని చెప్పారు. చంద్రబాబు బీసీల అభివృద్ధికి ఎనలేని కృషిచేశారని చెప్పారు. మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ బీసీలంతా ఏకమై చంద్రబాబును బలపరచాలని కోరారు. టీడీపీ రాష్ట్ర కార్య దర్శులు రెడ్డివారి గురవారెడ్డి, దశరథాచారి, మండల అధ్య క్షులు పొన్నారావు, బీసీ అధ్యక్షులు మునెయ్య, గుణ యాదవ్, రాచేటి సుబ్రహ్మణ్యం, నాయకులు రేణుకాదేవి, ఉమేష్ రావు, ధనంజయులునాయుడు, నాగరాజునాయుడు, శివశంకర్‌రెడ్డి, సూరినాయుడు, కృష్ణవేణి, కామేష్ యాదవ్, మునస్వామి, సదాశివం, రవి, హరిబాబు, ప్రతాప్, సుబ్రహ్మణ్యం రెడ్డి, చెంచయ్యనాయుడు,ముని రాజనాయుడు, ఎంఎస్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, దొరైరాజ్‌రెడ్డి పాల్గొన్నారు.